డి పట్టాలు పంపిణీకి తగు చర్యలు చేపట్టాలి

కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశం

విశాలాంధ్ర బ్యూరో–అల్లూరి జిల్లా: గిరిజన రైతులకు డి.ఫారం పట్టాలు పంపిణీ చేయడానికి తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయం నుండి 22 మండలాల రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భూముల రీ సర్వే, పివిటిజి ఓటర్ల నమోదు, గిరిజన సమస్యల పరిష్కారంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వే ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని స్పష్టంచేసారు. 250గ్రామాలలో ఇంకా వెక్టరైజేషన్ చేయవలసి ఉందన్నారు. అడ్డతీగల, రంపచోడవం, మారేడిమిల్లి, పాడేరు, పెదబయలు, ముంచంగిపుట్టు, అరకువ్యాలీ మండలాల్లో వెక్టరైజేషన్ పనులు వేగం పెంచాలన్నారు. మ్యుటేషన్లు చేయడంలో జాప్యం చేయకూడదని అన్నారు. పివిటి జి ఓటర్ల నమోదు పక్కాగా నిర్వహించాలని సూచించారు. ఫారం 6,ఫారం 7 సేకరణ వేగంగా పూర్తి చేయాలని చెప్పారు. మే 15 వ తేదీలోగా బిఎల్ఓలతో సమావేశాలు నిర్వహించాలని తాహశీల్దారు లకు సూచించారు. బి.ఎల్.ఓలకు పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. బిఎస్ఎన్ఎల్, జియో సెల్ టవర్ల నిర్మాణాలకు అవసరమైన భూములను త్వరితగతిన సేకరించాలని ఆదేశించారు.

ప్రత్యామ్నాయ పంటలకు ప్రణాళికలు

గంజాయి సాగు నిర్మూలనలో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పత్యామ్నాయ పంటలు వేయడానికి ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు సూచించారు. గిరిజన రైతలు మంచి దిగుబడులు సాధించి విధంగా లాభదాయకమైన పంటలను వేయడానికి ప్రోత్సహించాలన్నారు.

10 మంది ఎంపిడి ఓలకు షోకాజ్ నోటీసులు

ఉపాధి పనులు సక్రమంగా చేయని వి. ఆర్ పురం,మారేడిమిల్లి,రంపచోడవరం, కూనవరం, వై.రామవరం,గంగవరం, పాడేరు, ముంచంగిపుట్టు, డుంబ్రిగుడ, జి.మాడుగుల, దేవీపట్నం ఎంపిడి ఓలకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తామన్నారు. సక్రమంగా విధులు నిర్వహించని సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ల ఎస్ ఆర్ లు కలెక్టరేట్‌కు పంపించాలని ఎంపిడి ఓలను ఆదేశించారు. ఈ సమావేశాలలో జాయింట్ కలెక్టర్ జె. శివ శ్రీనివాసు, పాడేరు ఐటిడిఏ పిఓ, వి. అభిషేక్, రంపచోడవరం పి ఓ, సూరజ్ గనోరే, అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, డి. ఆర్. ఓ . పి. అంబేద్కర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే దేశాభివృద్ధి

కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

ఉత్తమ పంచాయతీలకు జిల్లాస్థాయి అవార్డులు అందజేత

విశాలాంధ్ర బ్యూరో–అనకాపల్లి: దేశంలో గ్రామాలన్నీ అభివృద్ధి చెందినట్లయితే దేశం అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. పంచాయితీ రాజ్ దినోత్సవం పురస్కారించుకొని సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామా అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా సర్పంచ్ లు కృషి చేయాలన్నారు. గ్రామస్థాయిలో అన్ని సౌకర్యాలు కల్పించాలని, ప్రభుత్వ పథకాలను అర్హులందరూ ఉపయోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. మహాత్మా గాంధీ పిలుపునిచ్చిన గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలన్నారు. ఈ క్రమంలో ఎదురయ్యే సమస్యలను సవాళ్లుగా తీసుకోవాలన్నారు. అన్ని పారామీటర్లలో ఉన్నత స్థాయిలో నిలిచే విధంగా కృషి చేయాలన్నారు. ముఖ్యంగా పారిశుధ్యం పరిశుభ్రత, ఆరోగ్యం, విద్యా, ఉపాధి, వ్యవసాయ రంగాలలో సుస్థిర అభివృద్ధి సాధించాలన్నారు.జిల్లా పంచాయతీ అధికారి ఆర్.శిరీష రాణి మాట్లాడుతూ. 2010 ఏప్రిల్ 24 న తొలిసారిగా అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ప్రారంభించారని తెలిపారు. ఈ రోజున రాష్ట్రస్థాయి జిల్లాస్థాయి మండల స్థాయిలలో వివిధ కేటగిరీలలో బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. 9 కేటగిరిలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గ్రామపంచాయతీలకు ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ అవార్డుల (9x3=27) ప్రధానం చేయుట జరుగింది. రాష్ట్ర స్థాయిలో 26 జిల్లాల నుండి 27 అవార్డులకు గానూ అనకాపల్లి జిల్లా 2 అవార్డులు దక్కించుకోవడం జరిగింది.

సత్యసాయి భజనమండలి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర–పాయకరావుపేట. సత్యసాయి భజనమండలి ఆధ్వర్యంలో పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పాయకరావుపేట, తునిలలో రాక్షా కార్మికులను పాదరక్షలు, టోపీలు పంపిణీ చేశారు. 150మంది పేదలకు పులిహోరా, మజ్జిగ, వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భజన మండలి కన్వీనర్ యజ్ఞవల్క శర్మ, సేవాదళ్ కోఆర్డినేటర్ ఏవి రమణరాజు, కృష్ణంరాజు, రమేష్, సురవరపు రాజు, లక్ష్మిపతిరాజు, సాయి, సుధ, సాయిదీప్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

విశాలాంధ్ర–ఆనందపురం: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జోన్–3 పోలాకి శ్రీనివాసరావు ఆదేశాలమేరకు, మంగళవారం కొత్త ఎలక్ట్రికల్ విద్యుత్‌లైన్లు పనులు నిర్వహించబడుతుందని అందువల్ల ఆనందపురం మండలంలో పెద్దిపాలెం, బీపీ కల్లాలు, చందక, గొట్టిపల్లి, కుసులవాడ, ఈ పంచాయతీ లకు,అన్ని గృహ వాణిజ్య పారిశ్రామిక వినియోగదారులకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్‌అంతరాయం కలుగుతుందని, ప్రజలందరూ సహకరించవలసిందిగా ఆనందపురం ఏఈ సురేష్ కుమార్ తెలిపారు.

ముత్యాలమ్మపాలెంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

విశాలాంధ్ర–పరవాడ: ముత్యాలమ్మపాలెం గ్రామ పంచాయతీ సచివాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని సర్పంచ్ చింత కాయల సుజాత, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షుడు చింతకాయల ముత్యాలు అధ్యక్షతన సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. పల్లెలు ప్రగతి బాటలో పయనిస్తేనే దేశ అభివృద్ధి సాధ్యమవుతోందన్నారు. అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా రావలసిన నిధులను పంచాయతీలకు బదిలీ చేస్తేనే గ్రామాభివృద్ధి జరుగుతోందన్నారు. కార్యక్రమంలో తిక్కవానిపాలెం సర్పంచ్ చేపల మసేను, పంచాయతీ కార్యదర్శి సోమి నాయుడు, మాజీ ఎంపీటీసీ చింతకాయల అమ్మోరు, కో–ఆపరేటివ్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ సూరాడ ముత్యాలరావు, కణితి చిన సోమేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

రింతాడలో సినిమా షూటింగ్ సందడి

విశాలాంధ్ర–జికెవీధి : జికెవీధి మండలం రింతాడలో సినిమా షూటింగ్ సందడి నెలకొంది. 30 రోజుల పాటు ఇక్కడే సినిమాకు సంబంధించిన సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. పరుచూరి విజయ్ ప్రవీణ ఆర్ట్స్ ప్రొడక్షన్ చిత్ర యూనిట్ నిర్మిస్తున్న సినిమా ఇది. హీరో మనోజ్ చంద్ర, గెస్ట్ హీరో సీనియర్ కామెడీ నటుడు సత్యంరాజేష్, ప్రేమ్‌సాగర్, హాలీవుడ్ కెమెరామెన్(అమెరికా), డైరెక్టర్, నిర్మాత విజయ ప్రవీణ పేర్కొన్నారు.

పంచాయతీల అభివృద్ధితోనే రాష్టాల అభివృద్ధి

విశాలాధ్ర–అనంతగిరి: పంచాయతీలు అభివృద్ధి చెందితేనే రాష్టాల అభివృద్ధి తద్వారా దేశ అభివృద్ధి సాధ్యమవు తుందని ఎంపీపీ శెట్టి నీలవేణి అన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ సందర్భంగా అనంతగిరి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో వివిధ అంశాలలో మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన పంచాయతీలకు ప్రశంసాపత్రాలను అందజేశారు. సర్పంచులు, ఎంపీటీసీలతో పంచాయతీ కార్యదర్శి సమన్వయంతో పనిచేసి గ్రామాల్లో స్వయం పరిపాలనతో పాటు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళితే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. సకాలంలో నిధులను వెచ్చించి గ్రామాల అభివృద్ధికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వాల హయాంలో పంచాయతీల సిసిచార్జీలు సకాలంలో కట్టకపోవడంతో ఆ భారం అంతా ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తూ పంచాయతీ నిధుల నుంచి సిసి చార్జీలను ఖర్చు పెడుతుందని దానివల్ల విద్యుత్ వ్యవస్థ పటిష్ట పరిచేందుకు అవకాశం కలుగుతుందని ఆమె అన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి దీసరి గంగరాజు మాట్లాడుతూ ప్రతి పంచాయతీని అభివృద్ధి బాటలో నడిపించేందుకు సర్పంచులు కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా పలు విభాగాల్లో అవార్డులో పొందిన సర్పంచ్‌లకు, కార్యదర్శిలకు ఎంపీటీసీలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఏవివి కుమార్, ఈఓపిఆర్డి మల్లేశ్వరరావు ఏవో లక్ష్మీనారాయణ సర్పంచులు ఫోరం అధ్యక్షులు అప్పారావు, కోఆప్షన్ సభ్యుడు షేక్ మదీనా, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం

విశాలాంధ్ర–పద్మనాభం :మండలంలోని ఈరోజు మండల పరిషత్ ప్రధాన కార్యాలయంలో మండల పరిషత్ సమావేశ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపీపీ కే రాంబాబు హాజరై మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా సచివాలయ వ్యవస్థ ను ఏర్పాటు చేసి మన అందరి సీఎం జగన్మోహన్ రెడ్డి గ్రామాల అభివృద్ధికి ఎంతో తోడ్పడ్డారన్నారు. ప్రతి పంచాయతీలో సచివాలయం ఏర్పాటు ద్వారా మండల స్థాయి సేవలని గ్రామాల్లోని అందుబాటులో ఉండటం వల్ల ప్రతి పౌరుడికి ప్రతి కుటుంబానికి ప్రతి సేవ గడప వద్దకే తీసుకెళ్లే ఘనత ఒక మన సీఎం జగన్మోహన్ రెడ్డికే చెల్లుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం విజయ్ కుమార్, విస్తరణ అధికారి ఎం ఉషారాణి ,మండల పరిషత్తు సిబ్బంది మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

3వ వార్డులో సమస్యలు పరిష్కరించండి : టీడీపీ

విశాలాంధ్ర–భీమిలి: భీమిలి జోన్ 3వ వార్డులో సమస్యలను పరిష్కరించాలని, జోనల్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కార్యరూపం దాల్చడం లేదని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీల కులు గంటా నూకరాజు అన్నారు. సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా భీమిలి జోనల్ కమీషనర్ బొడ్డేపల్లి రాముకి భీమిలి జోన్ 3వ వార్డు టీడీపీ నాయకులు పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు కమిషనర్ దృష్టికి పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. తోటవీధి కళ్యాణమండపం 2005లో ఏర్పాటు చేయడమైనదని, నాటినుండి తోటవీధిలో శుభకార్యక్రమాలు ఇక్కడే నిర్వహించేవారు. కానీ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తోటవీధి కళ్యాణ మండపాన్ని సచివాలయంకి ఇచ్చారన్నారు. సచివాలయంను ప్రైవేటు భవనంలోకి మార్చి కళ్యాణ మండపాన్ని స్థానికులకు ఫంక్షన్స్ చేసుకోవడం కోసం అప్పగించాలని కోరారు. అదేవిదంగా బీచ్‌రోడ్డులో ఉన్న జలగెడ్డ శ్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు అయిన మంచినీరు, షెడ్లు లేవు. అదేవిధంగా దహన కార్యక్రమాలు చేయుటకు ప్లాట్‌ఫారాలు లేవు. వాటిని ఏర్పాటు చేయాలని కోరారు. నేరళ్లవలస కోలనీలో కొత్తగా సామాజిక భవనం ఏర్పాటు చేయాలని కోరారు. రెల్లివీధి, బర్మాకోలనీ భావులు శిదిలావస్తకు చేరి ఉన్నాయి. వాటిపై ఐరన్ గ్రిల్స్ వేయాలని కోరారు. ఎగువపేట చెరువు పూర్తిగా పాడై దుర్గంధం వెదజల్లుతుంది. దీని కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. నేరళ్లవలస కోలనీ, కొంకివీధి, బర్మా కోలనీ, అప్పికొండ వీధి, గొల్లలపాలెం ఏరియాలో రోడ్లు, కాలువలు లేక స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. పైన సూచించున పలు సమస్యలను పరిష్కరించాలని గంటా నూకరాజు వినతిలో కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సంకురుభుక్త జోగారావు, కొక్కిరి అప్పన్న, అర్ధపాకల గురునాదరావు,వాడమొదలు సత్యారావు, జలగడుగుల మురళి, గండిబోయిన పోలిరాజు, కంచెర్ల కామేష్, కుప్పిల గురుమూర్తి, కందుల సుందర్ రావు, వాడమొదలు రమేష్, అల్లిపిల్లి సతీష్, వియ్యపు పోతురాజు, పిల్లా తాతారావు, వాసుపల్లి వంశీ, సత్తరవు చిన్నారావు, వాడమొదలు రాంబాబు, లక్ష్మణరావు, తాతారావు, తదితరులు పాల్గొన్నారు.

జనరంజక పాలన ముఖ్యమంత్రి జగన్ తోనే సాధ్యం

విశాలాంధ్ర–యలమంచిలి రూరల్ : మున్సిపాలిటీ 15వ వార్డు నెహ్రూ నగర్ సచివాలయ పరిధిలో సోమవారం నియోజకవర్గ ఎమ్మెల్యే యూ.వి.రమణ మూర్తి రాజు(కన్నబాబు) ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగారు.వార్డులో ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే వాటిని తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో వాలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి తన సొంత నిధులతో కొనుగోలు చేసిన వాటర్ ప్రూఫ్ బ్యాగ్ లను అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ, మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి, తహశీల్దార్ ఎస్.రాణి అమ్మాజీ, మున్సిపల్ చైర్మన్ పిల్లా రమాకుమారి, ఎంపిపి బోదెపు గోవింద్,వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, అర్రెపు గుప్తా,కౌన్సిలర్లు మరిసీశ్వర్రావు,వెంకట్, సంతోష్, వైసీపీ పట్టణ, రూరల్ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్యదొర, కె.త్రినాధ్,వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, నాయకులు సేనాపతి రాము,పిల్లా త్రినాధ్(డాక్టర్), రాంబిల్లి, మునగపాక, అచ్యుతాపురం గ్రామాల వైసీపీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

తితిదే మాదిరిగా ఆధార్ నెంబర్ తో కూడిన ఆన్‌లైన్ టిక్కెట్ విక్రయిస్తే మందిదేమో!

విశాలాంధ్ర–సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరాహలక్ష్మీనృసింహ స్వామివారి నిజరూపదర్శనం (చందనోత్సవం) ఫెయిల్‌పై భక్తులు, స్థానికులు, సీనియర్ సిటిజన్స్, సిబ్బంది ఎవరి అభిప్రాయాలు వారు వెల్లడించారు. వివిఐపి, విఐపి టికెట్ల విక్రయాలు, స్లాట్ కేటా యింపులో మాత్రం గందరగోళ పరిస్థితి నెలకొందని ఆరోపిస్తున్నారు. ప్రోటోకాల్ పాస్ లు తీసుకున్న వారికి వారి ప్రోటోకాల్ విషయంలో అధికారులు ఫెయిల్ అయ్యారని, ప్రముఖులంతా క్యూలైన్లలో గంటల తరబడి వేచిఉన్నారన్నా సంగతి తెలిసిందే. ఈ ఏడాది చందనోత్సవానికి తొలిసారిగా ఆన్‌లైన్ టికెట్లు విక్రయించారు. అయితే ఆన్లైన్ టికెట్ల విక్రయాలు గందరగోళంగా మారింది. సాంకేతిక సమస్యలతో టికెట్ల విక్రయాలు ఆలస్యం అయ్యాయి. రూ.300/-, రూ.1,000 టికెట్లు వెబ్‌సైట్‌లో చూపించినప్పటికీ స్లాట్ల నిర్దేశించిన టికెట్లు అందుబాటులో లేవని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాని కొంతమంది భక్తులు అంతరాలయ దర్శనం కావాలనుకునే వారు ఏవరు కాని ఒక్కొక్కరికి ఒక్క టిక్కెట్ ధర కనీసం రూ.5వేలు (కొండపైకి వాహన అనుమతితో సహా) లేదా రూ.10వేలు (కొండపైకి వాహన అనుమతితో సహా) తితిదే మాదిరిగా ఆధార్ నెంబర్ తో కూడిన ఆన్‌లైన్ టిక్కెట్ విక్రయిస్తూ ప్రత్యేక క్యూలైన్ ద్వారా ఆ టిక్కెట్ తనిఖీకి ఓ ప్రత్యేక యంత్రం, సిబ్బందిని ఏర్పాటు చేస్తే అటు ఆదాయంతో పాటు ఇటు భక్తులకు ఇక్కట్లు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తవని ఇదంతా చందనోత్సవంకు పది రోజుల ముందు ఈ తంతు పూర్తయితే బాగుంటుందని భక్తులు, స్థానికులు, సీనియర్ సిటిజన్స్, సిబ్బంది సలహాలు, సూచనలు చేశారు.

పర్యాటక పనులు వేగవంతంచేయండి : పిఓ అభిషేక్

విశాలాంధ్ర–పాడేరు: పద్మాపురం ట్రీ హౌస్‌లు ,హెచ్ ఎన్ టీ సి ఫారమ్ హౌస్ కాటేజీలు, చాపగెడ్డగార్డెన్ పనులు వేగంగా పూర్తి చేయాలని ఐటిడిఎ పి.వో.వి.అభిషేక్ అదేశించారు. సోమవారము ఐటిడిఎ కార్యాలయం నుండి సంబందిత అధికా రులుతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన వివిధ సూచ నలను చేశారు.. మే1 నాటికి సాధ్యమైనన్ని పనులు పూర్తి చేసి పర్యా టకులకు అన్నీ సౌకార్యాలతో అందు బాటు లోకి తేవాలని ఆదేశాలు జారీ చేశారు.

గీతంలో ప్రపంచ మేధోహక్కుల దినోత్సం

విశాలాంధ్ర–మధురవాడ: ప్రపంచ మేధోహక్కుల దినోత్సవంని పురస్కరించుకొని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. నాగపూర్ లోని రాజీవ్‌గాంధీ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంటలెక్చువల్ ప్రోపర్టీ మేనేజ్‌మెంట్ తో కలిసి నిర్వహించిన ఆన్‌లైన్ వర్క్‌షాప్‌లో ఐపిఆర్ నిపుణుడు, పేటెంట్స్ అండ్ డిజైన్స్ విభాగం అసిస్టెంట్ కంట్రోలర్ డాక్టర్ భరత్ ఎన్.సూర్యవంశీ పాల్గొని ప్రసంగించారు. నూతన ఆవిష్కరణలకు తప్పనిసరిగా మేధోహక్కులు పొందాలని ఆయన సూచించారు. విశ్వవిద్యాలయాలలోని పరిశోధకులు తమ ఆవిష్కరణలను రీసెర్చి పబ్లికేషన్స్ కంటే ముందు పేటెంట్ హక్కులు పొందడానికి ప్రాదాన్యత ఇవ్వలన్నారు. పేటెంట్ హక్కులతో పాటు భౌగోళికంగా ప్రాధాన్యత గల అంశాలను ఐపిఆర్ పరిదిలోకి తీసుకురావచ్చుఅన్నారు. గతంలో కంటే ప్రస్తుతం ఐపిఆర్ విధానాలు సరళీకృతం అయ్యాయని ఆయన వెల్లడించారు. గీతం స్కూల్ ఆఫ్ లా డైరక్టర్ ప్రొఫెసర్ ఆర్.అనితారావు మాట్లాడుతూ న్యాయ విద్యను అభ్యసించే విద్యార్థులు ఐపిఆర్ చట్టాలు, నిభందనల పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. గీతం రీసెర్చి డవలప్‌మెంట్ సెల్ డైరక్టర్ ప్రొఫెసర్ రాజా పి.పప్పు మాట్లాడుతూ పరిశ్రమలు, విద్యా సంస్థలు మధ్య మెరుగైన సంబంధాలు నూతన ఆవిష్కరణలకు దారి తీస్తాయన్నారు. విద్యార్థులను ప్రోత్సహించడం అవసరమని తెలిపారు. కార్యక్రమానికి స్కూల్ ఆఫ్ లా అసిస్టెంట్ ప్రొఫెసర్ చిత్ర సక్సెన సంధాన కర్తగా వ్యవహరించారు.

సమగ్ర దర్యాప్తు చేయాలి

విశాలాంధ్ర–గోపాలపట్నం: అప్పన్న స్వామి అంటే పేదల దేవుడని జనసేన నాయకులు, భీమిలి ఇంచార్జ్ పంచకర్మ సందీప్ అన్నారు. మొన్న జరిగిన చందనోత్సవం పూర్తీగా ప్రభుత్వ వైఫల్యం అన్నారు. మంగళవారం తోలిపావంచ వద్ద స్వామివారికి మొక్కులు చెల్లించి జై శ్రీమన్నారాయణ అంటూ నినాదాలు చేశారు. అనంతరం స్థానిక 98వ వార్డ్ జనసేన నాయకులు మజ్జి సూరిబాబు మాట్లాడుతూ పరిశ్రమల, దేవాదాయ, విద్యా శాఖ మంత్రులు, జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు అంతా దగ్గర ఉండి సింహాద్రి అప్పన్న భక్తులకు చుక్కలు చూపించేలా చేసారని, తిరిగి ఏమి జరగలేదని , స్వామివారి నిజరూపదర్శనం రెండు లక్షల మంది చేసున్నారని ఏవిధంగా లెక్కలు చెప్పారో వారి అంతరాలోచన వదిలేస్తున్నామన్నారు. ఏదిఏమైనా జరిగిన సంఘ టనపై ఎటువంటి సిఫార్సులకు లొంగకుండా సమగ్ర దర్యాప్తును దేవస్థానం అధికా రులపై చేయాలన్నారు. కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఆటోలో జీవీఎంసీ కి మేయరమ్మ

ప్రజా రవాణా వాడాలని అధికారులపై ఆగ్రహం

విశాలాంధ్ర బ్యూరో–విశాఖపట్నం: కాలుష్య నియంత్రణకు అన్ని వర్గాలూ సహకరించాలని మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పిలుపునిచ్చారు. జీవీఎంసీ తీసుకున్న నిర్ణయం మేరకు ఆమె తన సొంత వాహనం వదిలి ఆటోలోనే ఆఫీస్‌కు వచ్చారు. సోమవారం ఉదయం తన క్యాంపు కార్యాలయం నుంచి ఆటోలో జీవీఎంసీ ప్రధాన కార్యాలయానికి విచ్చేసి 'డయల్ యువర్ మేయర్', 'స్పందన' కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అన్ని కార్యక్రమాలూ ముగించుకుని విద్యుత్ వాహనంలో మళ్లీ తన క్యాంపు కార్యాలయానికి వెళ్లిపోయారు. వారానికి ఒకరోజైనా అందరూ తమ వాహనాల్ని పక్కన పెట్టి ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా ఆమె విజ్ఞప్తి చేశారు.

అధికారులపై మండిపడ్డ మేయర్ ...

గత ఏడాది కాలంగా నగరంలో కాలుష్యం ను నివారించాలనే లక్ష్యంతో ప్రజా రవాణా వ్యవస్థలో వారంలో ఒక రోజైన సోమవారం అందరూ కార్యాలయానికి రావాలని నిర్ణయించినప్పటికీ ఏ ఒక్కరూ ప్రజా రవాణాలో రాకుండా, జీవీఎంసీ కార్యాలయం గేటు బయట వరకు తమ వాహనాల్లో వచ్చి, పార్క్ చేయడం వల్ల జీవీఎంసీ కార్యాలయం చుట్టూ ట్రాఫిక్ స్తంభించిపోతుందని నగర మేయర్ హరి వెంకటకుమారి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం స్పందన సందర్భంగా అధికారులతో ఆమె మాట్లాడుతూ తాను ఏడాదికాలంగా ఇంటి నుండి ప్రతి సోమవారం ఆటోలో, బస్సులో కార్యాల యానికి చేరుకుంటున్నానని, అధికారు లు ఎవరూ ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించుకోకుండా వ్యక్తిగత వాహ నాల్లోనే వస్తున్నారని మండిపడ్డారు. వారంలో ఒక్కరోజు కూడా ఈ నిబంధన పాటించకపోతే వచ్చేవారం పోలీస్ అధికారులకు లేఖ రాసి వాహనాలన్నీ తరలించే చర్యలు చేపడతామన్నారు. ఉద్యోగులు, అధికారులు తమ సొంత వాహనాల్ని వదిలి ప్రజా రవాణాను ఉపయోగించుకోవాలని జీవీఎంసీ తీసుకున్న నిర్ణయాన్ని తుంగలో తొక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ ఆస్తులను కాపాడలేని ప్రభుత్వాలు మాకొద్దు : వామపక్షాలు

26న బహిరంగ సభ విజయవంతం చేయాలి

విశాలాంధ్ర–మల్కాపురం: స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ సిపిఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో చేపడుతున్న బహిరంగ సభకు తరలిరావాలని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మల్కాపురం రజక వీధి హరిజన వీధి ఏరియాలో ఇంటింటికి కరపత్రం పంపిణీ చేపట్టారు అనంతరం మాట్లాడుతూ ఈ నెల 26న కూర్మన్నపాలెం స్టీల్ ప్లాంట్ ఆర్చ్ వద్ద జరిగే ఈ మహా సభకు ముఖ్య అతిథులు సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ కే నారాయణ, సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బి వి రాఘవులు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ జేవీ సత్యనారాయణమూర్తి, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ కే లోకనాథం, సిపిఐ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గు నాయుడు తదిరులు హాజరవుతారు. పెంచిన పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరలు తగ్గించాలని పెంచిన ఇంటి పనులు చెత్త పనులు రద్దు చేయాలని తదితర నినాదాలు ఇస్తూ ఇంటింటికి కరపత్రాలు పంచారు. కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కాంద్రేగుల సత్యాంజనేయ మరియు గుడాల రాంబాబు సిపిఐ నాయకులు సీనియర్ కామ్రేడ్ సూరిబాబు గారు హిందుస్థాన్ గుర్తింపు యూనియన్ ఉపాధ్యక్షులు ఎన్ హరి మరియు గండ అప్పారావు త్రినాథ్ డి.గోపి పాల్గొన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయండి

అరకులోయ: అరకులోయ మండల కేంద్రంలో నేడు జరగనున్న సీపీఐ, సీపీఎం బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లో సురేంద్ర, పి.బాలదేవ్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని చినలబుడు, పద్మాపురం పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ కూలీల వద్ద ప్రచారం నిర్వహిస్తూ గిరిజన హక్కులకై చట్టాలు అమలుపై జరిగే బహిరంగ సభలో ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జీవో నెంబర్ 3 చట్టబద్ధం కల్పించి నూటికి నూరుశాతం ఉద్యోగాలు గిరిజనులకు ఇవ్వాలని, బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అసెంబ్లీ తీర్మానం రద్దు చేయాలని గిరిజన ఎమ్మెల్యేలు గిరిజనులకు తీవ్రమైన అన్యాయం చేసి గిరిజనుల మను గడకు నష్టం వాటిల్ల విధంగా తీర్మానాన్ని బలపరచడం అత్యంత దుర్మార్గమని గిరిజన ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేసి గిరిజనుల పక్షాన ఉంటారా లేదా గిరిజన ద్రోహులుగా మిగిలిపోతారా తేల్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధి కూలీలు శ్రీను,నర్సింగు, రామారావు, ప్రసాద్ పాల్గొన్నారు.

పాయంకరావుపేట రూరల్: బిజెపిని గద్దె దించుదాం.. దేశాన్ని కాపాడుకుందాం అంటూ సీపీఐ ఆధ్వర్యంలో మండలంలోని అరట్లకోట, మంగవరం, సత్యవరం గ్రామంలో నాయకులు ప్రచారభేరి నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు బందుల సుబ్బలక్ష్మి, మండల కార్యదర్శి వెలుగుల అర్జున్‌రావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ప్రజా జీవితాలతో చెలగాటమాడుతున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో గోళ్ల వెంకటేశ్వరరావు, తమ్మయ్యరాజు, బందుల నాగేశ్వరరావు, సూర్యప్రకాష్,పాల సత్తిబాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నర్సీపట్నం: గొలుగొండ మండలం కొత్త ఎల్లవరం, రాజపేట, గుండుపాల గ్రామాలలో వామపక్షాల "ప్రచార బేరి"లో కరపత్రాల పంపిణీలో భాగంగా సోమవారం ఉపాధి కూలీలతో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు మాట్లాడారు. ఎన్నికల ముందు ఓటర్లను మాయమాటలు చెప్పి గద్దెకెక్కిన మంత్రులు, ప్రధాని మళ్లీ మళ్లీ పదవుల కోసం దేశ సంపదను అమ్మడం,తాకట్టు పెట్టి ఓట్ల కోసం అనవసరమైన పథకాలు పెట్టి ఆర్థిక పరిస్థితులు ను దిగజారే రాజకీయాలు చేస్తూ ప్రభుత్వ పరిశ్రమలు లేకుండా చేయడంపై మండిపడ్డారు. ఏఐటియుసి జిల్లా నాయకులు ఎల్.వి.రమణ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం పొమ్మని చెప్పలేక పొగపెట్టే పరిస్థితులు తెస్తున్నాయన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జి గురు బాబు, సీపీఐ.మండల కార్యదర్శిలు మేకా భాస్కరరావు, నల్లబెల్లి శ్రీరామ మూర్తి, ఏఐవైఎఫ్ నాయకులు జి. రాధాకృష్ణ శెట్టి పైడియ్యా, పైల మాణిక్యం, లోకరపు అప్పలనాయుడు, శెట్టి రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఐ, సిపిఎం పార్టీలు చేపట్టిన ప్రచార బేరి కార్యక్రమం జీవీఎంసీ 97వ వార్డు సప్తగిరి నగర్ సుజాతనగర్ ఏ.జోన్, బి.జోన్, గోపాలకృష్ణ నగర్, ఆంజనేయులు నగర్ పాపయ్య రాజుపాలెం పెట్రోల్ బంక్ బ్యాక్ సైడ్ తదితర ప్రాంతాల్లో ఉత్సాహంగా సాగింది. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు ఏ.రమణ, ఎం.రాము సిపిఎం నాయకులు అప్పలనాయుడు సహ వామపక్షాల కార్యకర్తలు పాల్గొని ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు.

కొమ్మాది: విశాఖ స్టీల్ ప్లాంట్‌ను, ఇతర ప్రభుత్వ రంగసంస్థలను కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరి భాద్యత అని, కావున బీజేపీ అవలంభిస్తున్న వినాశకర విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా పోరాడాలని సీపీఐ, సీపీఎం మధురవాడ జోన్ కమిటీలు పిలుపునిచ్చాయి. దేశవ్యాప్తంగా ఉభయ కమ్యునిస్టు పార్టీలు నిర్వహిస్తున్న ప్రచార భేరి కార్యక్రమం జీవిఎంసి 5వ వార్డు శారదానగర్‌లో సోమవారం ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చాక ఉపాధి కల్పించక పోగా వున్న నిరుద్యోగం విపరీతంగా పెంచిందని ఎద్దేవా చేశారు. ప్రజలపై తీవ్రమైన భారాలు, పన్నులు వేస్తూ పేద, మధ్య తరగతి ప్రజల జీవనం కష్టతరం చేసిందన్నారు. దీనికి వ్యతిరేకంగా ఈ నెల 26న కూర్మన్నపాలెం స్టీల్‌ప్లాంట్ అర్చ్ వద్ద భారీ భహిరంగ సభ జరుగుతుందని ఈ సభకు భారీ ఎత్తున కార్మికులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. యాత్రలో సీపీఐ, సీపీఎం నాయకులు డి అప్పలరాజు, వి సత్యనారాయణ, బి భారతి, వి సన్ని పాత్రుడు, కుమార్, కే సుజాత పాల్గొన్నారు.

పాడేరులో భారీ వర్షం

విశాలాంధ్ర–పాడేరు: ఉదయమంతా ఎండ... మధ్యాహ్నామైతే వర్షం ఇలా.. గత కొద్ది రోజులుగా అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో కొనసాగుతుంది. సోమవారం కూడా పాడేరులో భారీ వర్షం కురిసింది. సుమారు గంటకు పైగా భారీ వర్షం కురిసింది. పాడేరులో ఉదయం నుంచి ఎండ తీవ్రత నెలకొంది. ఉదయం 9 గంటల నుంచి ఎండ తీవ్రత మొదలై సాయంత్రం 3 గంటల వరకు కొనసాగింది. ఎండ తీవ్రతకు భయపడి మధ్యాహ్న వేళల్లో ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు జనం భయపడుతున్నారు. మధ్యా హ్నాం 4 గంటల తర్వాత ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురి సింది. గంటన్నర సేపు కురిసిన వర్షానికి పాడేరు పట్టణం తడిచి ముద్దయింది. భారీగా వర్షం కురవడంతో జన జీవనానికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. వర్షానికి పట్టణంలోని రోడ్లు, వీధులు చిత్తడిగా మారాయి. చిరు వ్యాపారులు, వీధి వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గంటన్నరకు పైగా వర్షం కురవడంతో ఎండ దాటికి అల్లాడిపోతున్న ప్రజలు ఉపశమనం పొందుతున్నారు.

Piramal పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు డీహెచ్ఎఫ్ఎల్)

CIN:L65910MH1984PLC032639

రిజిస్టర్ ఆఫీస్: యూనిట్ నం.601, 6వ అంతస్తు, అమిటి బిల్డింగ్, అగస్త్య కార్పొరేట్ పార్క్, కమాని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదుట, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్), ముంబై-400 070 టి+91 22 3802 4000, www.piramalfinance.com

అనుబంధం–4, స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు– 2002 యొక్క నిబంధన 3 తో చదివే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి పూర్వపు దివాన్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్‌గా తెలిసి(డీహెచ్ఎఫ్ఎల్)న పిరమల్ కేపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృతఅధికారిగా దిగువ సంతకందారు, ఈ నోటీసులో పేర్కొన్న బాకీ మొత్తాన్ని సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ ఈ కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) / హామీదారు(లు) లకు కంపెనీ అధీకృత అధికారి ద్వారా డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది. రుణగ్రహీత బాకీ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పేర్కొన్న నిబంధనల యొక్క నిబంధన8తో చదువుకునే సదరు చట్టంలోని సెక్షన్ 13, సబ్ సెక్షన్ (4) కింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి, కింద వివరించిన ఆస్తులను కింద పట్టికలో పేర్కొన్న తేదీలలో దిగువ సంతకందారు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకున్నట్లు రుణగ్రహీత (లు) / హామీదారు (లు) మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమైనది. హామీగా పెట్టిన ఆస్తులను విడిపించుకునేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) యొక్క నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని మరియు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైనా కింద వివరించిన బాకీ మొత్తం మరియు దానిపై వడ్డీకి గాను పిరమల్ కేపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు డీహెచ్ఎఫ్ఎల్) చార్జికి లోబడి ఉంటుందని ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది.

వ. సం.	రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు	హామీగా పెట్టిన ఆస్తి వివరాలు (స్థిర ఆస్తి)	డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి మొత్తం	స్వాధీనత తేదీ
1.	APP ID & UNI CODE:-01801282&21200042970 శాఖ పేరు:-విశాఖపట్నం – సిరిపురం నాగేష్ రమణ పేరూరి, ఫ్లాట్ నెం.5 107గా తెలిసినది, గ్రౌండ్ ఫ్లోర్, రఘు టవర్స్, డి.నం.నెం.30-11-16/87 దాబా గార్డెన్స్, ఆదాయపు పన్ను కార్యాలయం దగ్గర, విశాఖపట్నం, విశాఖపట్నం, ఆంధ్ర ప్రదేశ్ :- 530016 నాగేష్ రమణ పేరూరి, ప్లాట్ నెం 49, ఎల్ఐజి సెక్టార్ 1, ఎంవీపీ కాలనీ, విశాఖపట్నం విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్ :- 530017 నాగేష్ రమణ పేరూరి, నెం 7 8 22, 3వ అంతస్తు, వెస్ట్ వింగ్ ఆలాసం బిల్డింగ్ ఆర్కే బీచ్, పిరి మిషన్ ఎదురుగా విశాఖపట్నం, విశాఖపట్నం విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్ :- 530003 భాను మురళీ కృష్ణ పక్కులంక ప్లాట్ నెం. 49 సెక్టార్ – 1 ఎల్ఐజి, ఎంవీపీ కాలనీ విశాఖపట్నం విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్:- 530017	ఫ్లాట్ నెం.5 107గా తెలిసినది, గ్రౌండ్ ఫ్లోర్, రఘు టవర్స్, డి.నం.నెం.30-11-16/87 దాబా గార్డెన్స్, ఆదాయపు పన్ను కార్యాలయం దగ్గర, విశాఖ పట్నం, విశాఖపట్నం, ఆంధ్ర ప్రదేశ్ :- 530016	నవంబరు 04, 2022 రూ. 2733942.62/-	20-ఏప్రిల్-2023

ప్రదేశం: విశాఖపట్నం
తేదీ : 24/04/2023

(అధీకృత అధికారి)
పిరమల్ కేపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
పూర్వం దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌గా తెలిసినది

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

దుర్మార్గపు వైసిపి పాలనను సాగనంపాలి

మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు

విశాలాంధ్ర-మాకవరపాలెం: దుర్మార్గపై వైసిపి పాలనను సాగనంపాలని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాత్రి మండలంలోని రాచపల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్రాభివృద్ధి కుంటుపడిందన్నారు. ఎక్కడికి వెళ్లినా సమస్యలే దర్శనమిస్తున్నాయన్నారు. టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించే సమావేశాలకు ప్రజలు స్వచ్ఛంధంగా తరలివస్తున్నారన్నారు. వైసిపి వారి సమావేశాలకు ప్రజలు రాకపతే సంక్షేమ పథకాలు తీసేస్తామంటూ బెదిరించాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. ఇప్పటికే నాలుగు లక్షల మందికి పింఛన్లు తీసేశారని ఆరోపించారు. మద్యాన్ని ఏరులై పారిస్తున్నారని మండిపడ్డారు. ప్రజలను కష్టాల్లోకి నెట్టిన వైసిపి ని రానున్న ఎన్నికల్లో ఇంటికి సాగనంపడం తధ్యమన్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు బుద్ద నాగజగదీశ్వరరావు మాట్లాడుతూ వైసిపి పాలనలో అన్ని రేట్లు పెరిగిపోవడంతో సామాన్య, మధ్యప్రజలు బతికి బట్టకట్టలేని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. రాష్ట్రం మళ్లీ అభివృద్ధి చెందాలన్నా, ప్రజలంతా ఆనందంగా ఉండాలన్నా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమన్నారు. ఇందుకోసం ప్రతీ ఒక్కరూ కష్టపడి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షులు ఆర్‌వై.పాత్రుడు, జిల్లా కార్యదర్శి లాలం కాశీనాయుడు, నాయకులు అల్లు రామునాయుడు, జోగిపాత్రుడు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చి... ఆదర్శంగా నిలిచాం...

జగనన్నే మా భవిష్యత్తు .. కార్యక్రమంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర-పాడేరు: జగనన్న పాలనలో సంక్షేమ విప్లవం కొనసాగుతుందని స్థానిక శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం పాడేరు-1 సచివాలయం పరిధిలోని బక్కపనుకు, గడ్డికాలనీ గ్రామాలలో జగనన్నే మా భవిష్యత్తు-మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి నిర్వహించారు. గడపగడపకు తిరుగుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మేలులను వివరించారు. ప్రభుత్వ పాలనపై పీపుల్స్ సర్వే నిర్వహించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఈ కార్యక్రమం ద్వారా స్వయంగా తెలుసుకోగలుగుతున్నారు. గృహయజమానుల అనుమతి మేరకు ఆయా ఇళ్లకు జగనన్న మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లు అంటిస్తున్నారు. అనంతరం ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి గడపకు వెళ్లి సమస్యలపై ఆరా తీయడంతో పాటు ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమం పథకాలను అందుతున్న తీరును అడిగి తెలుసుకుంటున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా? లేదా? అని ప్రజలను అడిగి తెలుసుకుంటున్నామన్నారు? మరింత మెరుగైన పాలన అందించేందుకు ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని సత్వర పరిష్కారానికి గడపగడప కు మన ప్రభుత్వం కార్యక్రమం చేప ట్టామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల పొందుతున్న లబ్ధిదారులను ప్రభుత్వంపై అభిప్రాయం తెలుసుకునేందుకు శ్రేణులు మా నమ్మకం నువ్వే జగన్ నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో దేశంలోని ఆదర్శంగా జగన్ నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ సీదరి రాంబాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూతంగి సూరిబాబు, అగ్రికల్చరల్ అడ్వైజర్ చైర్మన్ సరస్వతి, కెసిఎస్ ఇంచార్జ్ కోటేశ్వరరావు , పి ఎస్ ఎస్ చైర్మన్ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు చిట్టెమ్మ, పాత్రుడు, రాజేశ్వరి, ఏఎంసీ మెంబర్ లకే సత్యవతి,సర్పంచ్ లకే పార్వతమ్మ, సచివాలయం కన్వీనర్ కొట్టగుల్లి నాగేంద్ర, రాజారావు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మంగ్లన్న దొర, బొంజుబాబు, రామారావు, సింహాచలం, కిముడు కొండమ్మ ,సోషల్ మీడియా ఇన్చార్జి అల్లాడ నగేష్ పాల్గొన్నారు.

గంజాయి కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్

విశాలాంధ్ర-ఆనందపురం : పద్మనాభం మండలం పోలీస్ పోలీస్ స్టేషన్ సిఐ సన్యాసినాయుడు తెలిపిన వివరాల మేరకు 9వ తారీకు ఏప్రిల్ 2023న రాత్రి జరిగిన యాక్సిడెంట్‌లో బయటపడ్డ గంజాయి కేసులో విశాఖపట్నం పట్టణ ప్రాంతానికి చెందిన గుంప వీర్రాజు(24), అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రి గూడ మండలం కొయ్యమామిడి గ్రామా నికి చెందిన మర్రి బుజ్జిబాబు (40)అను ఇద్దరు ముద్దాయిలను సోమవారం అరెస్టు చేయడం జరిగినది. వీరిద్దరిని కోర్టులో ప్రవేశపెట్టగా 15 రోజులు రిమాండ్ ఇచ్చారు. అని పద్మనాభం సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసినాయుడు తెలిపారు.

చందనోత్సవం బందోబస్తులో గాయాలైన కానిస్టేబుల్ కు జనసేన నేతలు పరామర్శ

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: సింహాచలవ చందనోత్సవం బందోబస్తు నిమిత్తం విధులకు వచ్చిన 3వ పట్టణ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ జగదీష్ ఆర్టీసీ బస్సు కింద పడి తన కుడికాలుకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సందర్భంగా వారిని సోమవారం అపోలో హాస్పటల్‌లో చికిత్స పొందుతుండగా జనసేన భీమిలి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ పంచకర్ల సందీప్, భీమిలి నాయకులు ఈఎన్ఎస్ చంద్రరావు, కృష్ణయ్య, అనురాధ, త్రివేణి తదితర నాయకులు పరామర్శించారు. ప్రమాద వశాత్తు జరిగిన ఈ సంఘటనలో తీవ్రంగా కాలుకు గాయాలు పాలైన కానిస్టేబుల్ జగదీష్ ను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

శ్రీ లక్ష్మీదేవి అమ్మవారి జాతర ముహూర్తపు రాట ఉత్సవం

25న ఆలయ వార్షికోత్సవం

27 నుండి 29వ తేదీ వరకు జాతర

విశాలాంధ్ర-కొమ్మాది: జీవీఎంసీ 5, 7, వార్డుల పరిధి స్వతంత్రనగర్ శ్రీ లక్ష్మీదేవి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సోమవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీదేవి అమ్మవారి జాతర మహోత్సవాలు, వార్షికోత్సవం సందర్భంగా ముహూర్తపురాట మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఆలయ అధ్యక్షులు వాసుపిల్లి బండియ్య పర్యవేక్షణలో.. కార్యదర్శి బాలుపాత్రో, శ్వేత దంపతులచే శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు పూలఖండం గౌరీప్రసాద్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యదర్శి బాలుపాత్రో మాట్లాడుతూ ప్రతీ ఏటా శ్రీ లక్ష్మీ దేవి అమ్మవారి జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తూ వచ్చామని,అదేవిధంగా ఈ ఏడాది కూడా వార్షికోత్సవ వేడుక,జాతర కార్యక్రమాలు ఈనెల 25న ఆలయ వార్షికోత్సవం. 27 నుండి 29వ తేదీ వరకు జాతర, 30న భారీ అన్నసంతర్పణ నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు పేర్కొన్నారు. కావున ఈ వేడుకల్లో భక్తులంతా పాల్గొని శ్రీలక్ష్మీదేవి అమ్మవారి కృపకు పాత్రులుకాగలరని కోరారు. కార్యక్రమంలో ఆలయ కోశాధికారి కొత్తాల శ్రీను, ఆర్గనైజింగ్ సెక్రటరీ దిబ్బశ్రీను, ఉప కోశాధికారి దాది గౌరీశంకర్, అనుపోజు నాగరాజు, బావిశెట్టి జగన్, కరకాని ఈశ్వరరావు, జోగేశ్వరపాత్రో, ఈరోతి అప్పారావు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ చట్టంపై కార్యక్రమం

విశాలాంధ్ర-జికెవీధి: పంచాయతీ రాజ్ చట్టం దినోత్సవం సందర్భంగా సోమవారం జికెవీధి ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ ఉమా మహేశ్వరరావు సమావేశం జరిగింది. సమావేశంలో ఎంపిపి బోయిన కుమారి, వైస్ ఎంపిపి ఆనందరావు, లోతా దేముడు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రామకృష్ణలు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్టం చేయుటకు కేంద్రం పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో ఏటా ఏప్రిల్ 24న ఈ దినోత్సవం నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధికారులు, పంచాయతీ సర్పంచ్లు, సచివాలయ సిబ్బంది, సెక్రటరీలు, ఎంపిటిసిలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-వి.ఆర్.పురం: మండలంలోని, రామవరం పంచాయతీ పరిధి లోని, గ్రామాలలో ఇటీవల నిర్వహిస్తున్న జగనన్నే మా నమ్మకం జగనన్నే మ్మా భవిష్యత్తు ఇంటింటికి ప్రచారంలో ప్రజల సమస్యలను తెలుసుకొనిన సచివాలయ కన్వీనర్లు సోమవారం రామవరం గ్రామ సచివాలయంలో ప్రజల సమస్యల మీద రామవరం పంచాయతీ సెక్రటరీ. తాతారావ్నును కలసి గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్ను పరిష్కరించాలని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా ప్రతి గ్రామములో వెలగని వీధి దీపాలు కొప్పల్లి, శబరి రాయి గూడెం గ్రామాలకు నీట సమస్య ఉందని,3చేతి పంపు బోర్లు కావాలని అడగడం జరిగింది.అలానే మట్టిరోడ్డు లు వీధులలో మరమ్మతులు చేయాలనీ శబరిరాయి గూడెం గోమ్ము రోడ్డు మరమ్మతులు చేయాలనీ తెటలిపారు. సమావేశంలో జగనన్న సచివాలయం కన్వీనర్స్ ఆసు. లక్ష్మణ్ రావు, సోడే. రాజబాబు, మడి. ముత్యాలరావు, వార్డ్ మెంబెర్ ఆసు. కోటేశ్వరరావు పాల్గొన్నారు.

శంభు నాయుడు కుటుంబానికి వైకాపా అండ

పిడుగుపాటుకు గురైన కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేత

విశాలాంధ్ర-చింతపల్లి: పిడుగుపాటుకు గురై మృతి చెందిన వంతల శంబు నాయుడు కుటుంబానికి వైకాపా ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని చింతపల్లి జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. మండలంలోని బెన్నవరం పంచాయతీ పరిధిలోని పోతురాజు గుమ్మల గ్రామంలో ఈనెల 22న ఉరుములు, మెరుపులతో కురిసిన భారీ వర్షం కారణంగా పిడుగు పడి గిరిజనుడు పశువుల కాపరి వంతల శంబు నాయుడు మృతి చెందిన సంఘటన పాఠకులకు తెలిసిందే. పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి ఆదేశాల మేరకు జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య సోమవారం ఆ పంచాయతీ సచివాలయం కన్వీనర్ బచ్చల బొజ్జన్న దొర తో కలిసి పోతురాజు గుమ్మల లో బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.5 వేల నగదు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిడుగుపాటుతో సంబు నాయుడు మృతి చెందడం బాధాకరమైన విషయం అన్నారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వపరంగా అందవలసిన ఆర్థిక సహాయాన్ని అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అభిషేక్ ల దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన ఆర్థిక సహాయం అందే విధంగా కృషి చేస్తామన్నారు. కుటుంబ సభ్యులు అధైర్య పడకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గృహ సారధి శ్రీనివాస్, దురియా హేమంత్ కుమార్, లోవరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కంచివానిచెరువులో ఉపాధి పనులకై స్పందనలో ఫిర్యాదు

విశాలాంధ్ర-మాకవరపాలెం: మాకవర పాలెం మండలం కంచి వానిచెరువు పై విషయమై సోమవారం స్పందన కార్యక్రమంలో ఆయకట్టుదారులు ఫిర్యాదు చేశారు. ఈ కంచివానిచెరువులో ఉపాధి హామీ అభివృద్ధి పనులు చేపట్టవలసిందిగా ఎంపిడిఒ అరుణశ్రీకి చెరువు ఆయకట్టు దారులు వినతిపత్రం ఇచ్చారు. చెరువుపై ఉన్న స్టే కోర్టు ఎత్తివేసినప్పటికీ ఎంపిడిఒ ఉపాధి పని చేపట్టడానికి అనుమతి ఎందుకు ఇవ్వలేదన్నారు. ఈ మేరకు ఎంపిడిఒ మాట్లాడుతూ తహశీల్దార్ వద్ద ఈ చెరువుపై ఉపాధి పని చేయటానికి ఎటువంటి అభ్యంతరం లేదని క్లియరెన్స్ సర్టిఫికేట్ తెచ్చిన యెడల ఉపాధి పని పనులు చేపడతామని చెప్పగా దీనిపై తహశీల్దార్ ప్రసాదరావును కలిసినప్పటికి క్లియరెన్స్ సర్టిఫికేట్ ఇవ్వలేదని, దీంతో స్పందనలో ఫిర్యాదు చేశామని ఆయకట్టుదారులు చింతా శర్మ, అంకంరెడ్డి రాంబాబు, సంతోష్‌లు తెలిపారు.

పంచాయితీ వ్యవస్థ అభివృద్ధితోనే దేశాభివృద్ధి

విశాలాంధ్ర-కోటవురట్ల: పంచాయితీలు అభివృద్ధి చెందినట్లయితే దేశం అభివృద్ధి చెందుతుందని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. సోమవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. అన్ని గ్రామ పంచాయతీలో గ్రామసభలు ఏర్పాటుచేసి పంచాయతీ వ్యవస్థల ద్వారా ప్రజలకు అందుతున్న సుపరిపాలన, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం కోటఉరట్ల ప్రధాన కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమాదేవి, ఈవోపిఆర్డి ప్రేమ సాగర్, కోటవురట్ల సర్పంచ్ అనిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, ఎంపీటీచివాలయం సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జైభారత్ సత్యాగ్రహ దీక్షకు తరలివెళ్లిన నాయకులు

విశాలాంధ్ర-పాయకరావుపేట రూరల్: కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యం పట్ల అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా విజయవాడ లో జరిగే జై భారత్ సత్యగ్రహ దీక్షకు కాంగ్రెస్ పార్టీ పిసిసి డెలిగేట్ జగతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలు విజయవాడ తరలివెళ్లారు. కార్యక్రమంలో పోలవరపు అప్పలరాజు, మోర్త సింహా చలం, ప్రగడ చక్రరావు, ఎస్ఎస్‌వి సత్యనారాయణ, నడంపల్లి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి సీతారామరాజు విజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో 'మేడే' సాంస్కృతిక ఉత్సవాలు

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : కార్మిక దినోత్సవం "మే డే" సందర్భంగా ఏప్రిల్ 30న అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో "మే డే" సాంస్కృతిక ఉత్సవాలు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయని సోమవారం జరిగిన పత్రికా విలేఖర్ల సమావేశంలో పాల్గొన్న జి.ఎస్. రాజేశ్వరరావు, దండు నాగేశ్వరరావు, ఎల్లాజీలు తెలియజేసారు. మే దే సందర్భంగా నగరంలోని కార్మికులు ఉద్యోగులు ఉపాధ్యాయులు మరియు వారి కుటుంబ సభ్యులలో కళా ప్రావీణ్యం కలవారందరినీ ఒక దగ్గరకు చేర్చి ఏప్రిల్ 30న ఉదయం 10 సాయంత్రం 5 వరకు ఒక పండుగ వాతావరణంలో మేడే సాంస్కృతిక ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. వారింకా మాట్లాడుతూ పాటలు, పద్యాలు, శ్రామిక అభ్యుదయ గీతాలకు శాస్త్రీ య నృత్యాలు, కోలాటాలు, తప్పెట గుళ్ళు, ఏకపాత్రాభినయాలు, ఫ్లూటు తదితర వాయిద్య కళారూపాలు, మిమిక్రీ, హాస్యం, షార్ట్ ఫిలిమ్స్ తదితర కళారూపాల్లో ప్రావీణ్యం ఉన్న వారంతా యూనియన్ల అనుబంధాలు రాజకీయాలతో సంబంధం లేకుండా పాల్గొనవచ్చని, ప్రదర్శించే ఏ కళారూపమైనా విశాఖ స్టీల్ ప్లాంట్ , ఇతర ప్రభుత్వరంగసంస్థల పరిరక్షణ, దేశభక్తి, దేశ సమైక్యత, సమగ్రత, లౌకికతత్వం, సామాజిక న్యాయంలపై ప్రదర్శించాలని తెలిపారు. ఇప్పటికే వివిధ రంగాలకు చెందిన కళాకారులు కోలాటం, శ్రామిక గీతాలకు శాస్త్రీయ నృత్యాలు, అల్లూరి సీతారామరాజు ఏకపాత్రా భినయాలు, అభ్యుదయగేయాలు, లఘునాటికలు ప్రదర్శిస్తామని ముందు కొచ్చారు. విశాఖ నగరంలోని కార్మికులు ఉద్యోగులు ఉపాధ్యాయుల్లో కళా ప్రావీణ్యం ఉంది, పాల్గొన దల్చుకున్న వారంతా ఏప్రిల్ 25 లోపు తమ ఎంట్రీలను 9490750661, 9490098794 కాంటాక్ట్ నెంబర్లకు వాట్సాప్ ద్వారా పంపవలసిందిగా కోరుతున్నామని, పాల్గొనే వారందరికీ ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందిస్తామని తెలిపారు.

ఇంటింటి సర్వేకు సహకరించండి : తహశీల్దార్ శ్రీధర్

విశాలాంధ్ర-వి.ఆర్.పురం: కలెక్టర్ వారి ఆదేశాల మేరకు మండలంలోని ప్రయారిటీ హేబిటేషన్‌గా గ్రామాలుగా గుర్తించబడిన రామవరప్పాడు అడవి వెంకన్నగూడెం చింతరేవుపల్లి పత్తిపాక గుండు గూడెం రాజుపేట కాలనీ వడ్డిగూడెం ధర్మ తాళ్లగూడెం విఆర్ పురం నందు ఈనెల 25 నుండి నివాస గృహాలు ఇతర కట్టడాలు, చెట్లు గురించి సర్వే బృందాలు ఇంటింటికి వచ్చి తిరిగి సర్వే నిర్వహిస్తారని స్థానిక తహసీల్దార్ ఎన్.శ్రీధర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సర్వే బృందాల యందు రెవెన్యూ అధికారులు పంచాయతీ కార్యదర్శి ఇంజనీరింగ్ అసిస్టెంట్ విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్ ఫారెస్ట్ బీట్ అధికారులు ఆర్ అండ్ బి హౌసింగ్ అధికారులు పాల్గొనేదరని, సదరు సర్వే బృందాలకు సర్వే సమయమునందు అందుబాటులో ఉండి సంబంధిత రికార్డులు ఇంటి పన్ను రసీదు ఆధార్ కార్డు రేషన్ కార్డు ఇతర డాక్యుమెంట్స్ దాఖలు చేసి సర్వే రికార్డుల యందు నమోదు చేసుకొనుటకు సహకరించవలసినదిగా కోరడమైనది సదరు సర్వే పి ఎన్ నోటిఫికేషన్ నందు ఆమోదించబడిన కట్టడములకు మాత్రమే వర్తించు నని, ప్రజలు ప్రజాప్రతినిధులకు తెలియజేయడమైనది.

సామాజిక అభివృద్ధి వైసీపీతోనే సాధ్యం : ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

విశాలాంధ్ర-పెదగంట్యాడ/ గాజువాక: సామాజిక అభివృద్ధి వైసీపీతోనే సాధ్యమని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. జగనన్నే మా భవిష్యత్తు,నువ్వే మా నమ్మకం జగన్ రెండో విడత కార్యక్రమం బీసీ రోడ్డు కాకతీయ కూడలిలో వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా నాగిరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా జరగనంతగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్ లోనే జరుగుతున్నాయని చెప్పారు. ప్రతి గడపలోనూ ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు.వైసీపీకి వస్తున్న ప్రజా స్పందనను చూసి చంద్రబాబు ఓర్వలేక పోతున్నారని ఆరోపించారు.నియోజకవర్గ పరిధిలోని అన్ని వార్డులో ఈ కార్యక్రమం చురుగ్గా జరుగుతుంది అని తెలిపారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి,గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్ రెడ్డి,కులుకూరి మంగరాజు, వార్డు కమిటీ ప్రధాన కార్యదర్శి పెద్దింటి మంగునాయుడు, సింగంపల్లి దేముడు, సూర్య ప్రకాష్,జానా సతీశ్, పెంద్ర రాజు, యర్రా సతీశ్, మంత్రి మంజుల,వార్డు నాయకులు మంగునాయుడు, రాంబాబు, మంత్రి మంజుల, ఎల్వి రమణ,గండి అప్పరాజు విగ్నేస్, గొల్లపల్లి రాంబాబు, అర్జున్, అడిగర్ల రమణ, టి రాంబాబు, పప్పల లక్ష్మీ, టీచర్ దేవి, అప్పలనర్సమ్మ, అన్నాజీ, శ్రీను రాజు, సుందరరావు, ఈశ్వరరావు, ఫణి, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

చలో చింతూరు వాల్ పోస్టర్లు ఆవిష్కరణ

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : మండల కేంద్రం రేఖపల్లి గ్రామంలోని సిపిఎం కార్యాలయం వద్ద సిపిఐ, సిపిఎం పార్టీల జిల్లా, మండల నాయకులు చింతూరులో మే 4న జరుగుతున్న బహిరంగ సభ జయప్రదం చేయాలని. సోమవారం వాల్ పోస్టర్లను ఆవిష్కరణ నిర్వహించారు ఈ సందర్భంగా. ఆ పార్టీ నాయకులు పూనెం సత్యనారాయణ చినబాబు మాట్లాడుతూ మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, బహిరంగ సభ జరుపుతున్నామని మండలాల పరిధిలోని గ్రామాల నుండి మే-4వ తేదీన పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని వారు విజ్ఞప్తి చేశారు. రెండు కమ్యూనిస్ట్ పార్టీల మండలాల నాయకత్వం, కార్యకర్తలు గ్రామ గ్రామాన వాల్ పోస్టర్లు, కరపత్రాలు, గ్రూప్ మీటింగ్ లు పెడుతూ ప్రచారం చేస్తున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పంకు సత్తిబాబు. పులి సంతోష్ కుమార్ గుండుపూడి లక్ష్మణరావు, విప్రకాష్, హజరత్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైసీపీలోకి చేరికలు

విశాలాంధ్ర-యలమంచిలి : యలమంచిలి మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆ పార్టీని వీడి, వైసీపీ గూటికి చేరారు. మండలంలో మేజర్ పంచాయతీ అయిన ఏటికొప్పాక గ్రామానికి చెందిన 10మంది తెలుగుదేశం పార్టీ నాయకులు ఆ పార్టీని వీడి,ఏటికొప్పాక వైసీపీ నాయకులు సేనాపతి రాము ఆధ్వర్యంలో ఎమ్మెల్యే యూ.వి.రమణమూర్తి రాజు(కన్నబాబు) సమక్షంలో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి ఎమ్మెల్యే స్వయంగా కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులయి పార్టీలో చేరడం జరిగిందన్నారు.గ్రామంలో వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం అయ్యే విధంగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని పార్టీలో చేరిన వారు తెలిపారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ,ఎంపీపీ బోదెపు గోవింద్, మున్సిపల్ చైర్మన్ పి.రమాకుమారి,వైస్ చైర్మన్లు,వైసీపీ రూరల్ పార్టీ అధ్యక్షులు కె.త్రినాథ్,మామిడి సత్తిబాబు, అర్జున,ప్రసాదు,ఎ. అప్పలరాజు,ఎ.నాగేష్, కె.రమేష్, జి.బండిరాజు, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిపై అవగాహన ర్యాలీ



విశాలాంధ్ర-ఆనందపురం: ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ప్రకృతి వానిపాలెంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారినీ డా: కె. శైలజ ఆధ్వర్యంలో జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో క్షయవ్యాధి గురించి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో డా: కె.శైలజ మాట్లాడుతూ రెండు వారాలు పైగా దగ్గుతో బాధపడుతున్న వారు తప్పకుండా కపము పరీక్ష చేయించు కోవాలి. ఆశా కార్యకర్తలు దగ్గర కప పరీక్ష కోసము శ్యాంపిల్స్ అందుబాటులో ఉండును వ్యాధి నిర్ధారణ అయిన వెంటనే మందులు ఆశా కార్యకర్తలు ద్వారా (డాట్స్) ప్రోగ్రామ్ ద్వారా మందులు ఉచితముగా మందులు అందించబడును .కావున అందరు నిర్భయముగా క్షయ వ్యాధిని. మనం అంతమొందించగలం అనే నినాదం తో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాంబమూర్తి. హెల్త్ సూపర్వైజర్ ఐ. గోవిందరావు, సిహెచ్ఓ. మానస. హెల్త్ అసిస్టంట్ తారకేష్ను,సురేష్. పాఠశాల ఉపాధ్యాయురాలు భవాని.అంగన్వాడీ టీచర్ రమణమ్మ ఆశా కార్యకర్తలు లక్ష్మి.రమాదేవి. పాల్గొన్నారు.

ఉక్కు ప్రైవేటీకరణ ఆపండి



విశాలాంధ్ర-గాజువాక: ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ ను తక్షణమే ఆపాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. ప్రచార భేరి పాదయాత్ర లో బాగంగా సోమ వారం 76వ వార్డు స్వతంత్ర నగర్ లో ప్రచారాన్ని కొన సాగించి ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం వామ పక్ష పార్టీల నేతలు కసి రెడ్డి సత్యనారాయణ, ఎం.రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉక్కు కర్మాగారాన్ని నూటికి నూరు శాతం అమ్మా లనే ప్రయత్నం ను తక్షణమే విర మించు కోవాలి అని అన్నారు. మోదీ విధానాలు అప్రజాస్వామికమని , వామ పక్ష పార్టీలన్ని ఐక్యమై పోరాటం చేస్తున్నాయని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో నాయకులు జి.ఆనంద్ , ఏ.లోకేష్ , వై.నంద న్న , తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సర్పంచ్ లకు సన్మానం

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : రాజవొమ్మంగి మండలం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఉత్తమ సర్పంచ్ లను ఘనంగా సన్మానించారు, చేరుకుంపాలెం సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, లాగరాయి సర్పంచ్ ఘన లక్ష్మీ, తవిటి కొండ సర్పంచ్ అగూరి శుభలక్ష్మి, మారెడుబాక సర్పంచ్ తొంట ఆదిరాజు లను, ఎంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్పిటిసి వడుగుల జ్యోతి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో ఎంపిపి మాట్లాడుతూ ప్రజలకోసం కష్టపడ్డా ప్రతి ఒక్కరినీ ప్రభుత్వం గుర్తిస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బాపన్న దొర ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మీపురం పెద్ద చెరువులో అనధికార మట్టి తవ్వకాలు

ఇరిగేషన్ ఈఈ అనుమతులు చూపిస్తున్న తునివలస రైతులు

అక్రమ తవ్వకాలపై స్పందించిన చోడవరం తహసీల్దారు

విశాలాంధ్ర-చోడవరం : చోడవరం మండలంలోని లక్ష్మీపురం పెద్ద చెరువులో రాత్రి పగలు తేడా లేకుండా జరుపుతున్న అక్రమ తవ్వకాలపై మీడియా నిఘా విభాగం సోమవారం జరిపిన సర్వేలో పలు నిజాలు బయటపడ్డాయి. లక్ష్మీపురం చెరువులో మట్టి తవ్వకాలు జరిపేందుకు ఇరిగేషన్ ఈఈ నుండి గతేడాది పొందిన అనుమతులను చూపిస్తూ తునివలసకు చెందిన కొందరు రైతులు మట్టి తవ్వకాలు ఆదివారం నుండి జరుపుతున్నట్లు చెబుతున్నారు. దీనిపై తునివలస మాజీ సర్పంచ్ మాట్లాడుతూ లక్ష్మీపురం పెద్ద చెరువు వెనుక నీటితో తమ గ్రామానికి చెందిన సుమారు 150 ఎకరాలు ప్రతీ ఏడాది నీటి ముంపునకు గురై రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారు అని తెలిపారు. దీనిపై పలుమార్లు ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో స్పందించిన అధికారులు, నిర్ణీత కొలతల మేర లక్ష్మీపురం చెరువులో మట్టి తవ్వకాలు జరిపి, ఆ మట్టి (స్లిట్)తో ముంపునకు గురవుతున్న తునివలస భూములను ఎత్తు చేసుకోవాల్సిందిగా ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. వడ్డాది, చోడవరం సెక్షన్ ఇరిగేషన్ అధికారులకు, చీడికాడ రెవెన్యూ అధికారులకు, రైతాంగానికి పంపిన ఉత్తర్వులను వారు చూపిస్తున్నారు. వాస్తవానికి లక్ష్మీపురం చెరువులో మట్టి అక్రమ తవ్వకాలు సుమారు నెల రోజులు ముందు నుండి జరుపుతున్నారు అని లక్ష్మీపురం, ధామునాపల్లి గ్రామస్తులు చెబుతున్నారు. గతంలో విశాలాంధ్ర లో వచ్చిన వార్తలపై లక్ష్మీపురం సర్పంచ్ కోపోద్రిక్తుడైన సంఘటనలు వున్నాయి. ఈ నేపథ్యంలో చోడవరం తహసీల్దారు తిరుమల బాబు ను వివరణ కోరగా, చెరువుల్లో మట్టి అక్రమ తవ్వకాలు తమ దృష్టికి రాలేదన్నారు. మట్టి అక్రమ తవ్వకం దారుల వాహనాలు తక్షణమే తహశీల్దారు కార్యాలయానికి తీసుకు రావలసిందిగా దామునాపల్లి విఆర్ఎ ను ఆదేశించారు. మట్టి అక్రమ తవ్వకాలు జరిపే వారికి రెవెన్యూ అధికారుల ఆదేశాలు ఏ విదంగా తెలిశాయో తెలియదు గానీ, విఆర్ఎ వచ్చేసరికి లక్ష్మీపురం చెరువులో ఒక్క వాహనం కనపడలేదు అని చెబుతున్నారు. దీనిపై ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవలసిందిగా స్థానికులు కోరుతున్నారు.

ఆపదలో ఉన్న వారిని వైకాపా ఆదుకుంటుంది...

విశాలాంధ్ర-చింతపల్లి: ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో వైకాపా ప్రభుత్వం ముందుంటుందని చింతపల్లి జెడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. లోతుగెడ్డ సర్పంచ్ చింతల సునీల్ తో కలిసి ఆ పంచాయతీలోని లింగాల గుడి గ్రామాన్ని సోమవారం ఆయన సందర్శించారు. ఈ క్రమంలో మన్య ప్రాంతంలో ఈ మధ్య కురుస్తున్న అకాల వర్షాలకు తోడైన ఈదురు గాలుల కారణంగా ఇంటి పైకప్పు కోల్పోయిన లింగాలగుడి గ్రామస్తురాలు కిముడు జానకమ్మ ను పరామర్శించి ఆ కుటుంబాన్ని ఆదుకునే క్రమంలో భాగంగా నిత్యావసర సరుకులు అందించిన చింతపల్లి జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, హేమంత్ కుమార్ లు ఆ సమయంలో అక్కడ కు విచ్చేసిన తెదేపా నాయకుడు, ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు సీవేరి అబ్రహం, కామేశ్వరరావు, లోవరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు మోదకొండమ్మ అమ్మవారి పండగ

విశాలాంధ్ర-చీడికాడ: మండల కేంద్రమైన చీడికాడలో మంగళవారం మోదకొండమ్మ అమ్మవారి పండగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు కమిటీసభ్యులు తెలిపారు తెల్లవారుజాము నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు సాయంత్రం అమ్మవారి ఘటాలను భారీ వేసాలతో గ్రామ పురవీధుల్లో ఊరేగింపు అనుపు కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు పలువీధుల్లో భారీ విద్యుత్ అలంకరణ ఏర్పాటుచేసారు గ్రామంలో రాత్రికి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు అధికసంఖ్యలో భక్తులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

వంతల రామన్న కు పెరుగుతున్న ఆదరణ

విశాలాంధ్ర-పాడేరు: అల్లూరి సీతారామ రాజు జిల్లా డుంబ్రిగూడ మండలం అర్మ పంచాయితీ జుర్రి పాడు గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఆ గ్రామంలో విచ్చేసి అక్కడ సమస్యలు తెలుసుకున్న ఆదివాసి యువతేజం ప్రజలు మన్నాను పొందు తున్న మన గిరి పుత్రుడు అందరి ఆప్తుడు వంతల రామన్న ఆ గ్రామానికి వెళ్ళగానే జై రామన్న జై జై రామన్న అంటూ నినాదాలు మారి మ్రోగిపోయా మీలాంటి పేదవాడు ముందుకు రావాలని ఎప్పుడో నుంచి మా కలలుకాను కలలుగానే మిగిలిపోయాయని అన్నారు. మా కలలను నిజం చేసే నాయకుడు వచ్చావయ్యా అని ఆ గ్రామస్తులు థింసా నాట్యాలతో సంబరాలు చేసుకొన్నారు. ఆ గ్రామ సమస్యలు రోడ్డు, అలాగే 50 మంది చిన్న పిల్లలు ఉన్నప్పటికీ మినీ అంగన్వాడి కేంద్రం తప్ప అంగనవాడి సెంటర్ లేదని ఆ గ్రామస్తులు తెలిపారు.అలాగే సరైన ఇల్లు లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు వ్యూహకర్త కూడా కళ్యాణం,వెంకట్, రవి వర్మ, రంజిత్, ప్రశాంత్,అలాగే గ్రామ పెద్దలు సిదేరి ప్రసాద్, సిదేరి సత్యారావు, మర్రి అప్పారావు, మర్రి నాగేశ్వరరావు, కొట్నాపల్లి గ్రామ కాపరస్తులు పాంగి జై రామ్, అలాగే ఆ గ్రామ పెద్దలు యువకులు, మహిళలు పాల్గొన్నారు..

అలెక్స తో పిల్లల కమ్యూనికేషన్ నైపుణ్యాలు వృద్ధి

విశాలాంధ్ర-విశాఖ సిటీ: కాంటార్ నిర్వహించిన అధ్యయనం వెల్లడించిన దాని ప్రకారం, అధ్యయనంలో పాల్గొన్న 95 శాతం మందికి పైగా తల్లిదండ్రులు , ఇంటిలో అలెక్స ను వాడితే అది తమ పిల్లల కమ్యూనికేషన్ నైపుణ్యం మెరుగుపరచడంలో సహాయపడుతుందని చెబుతున్నారని అమెజాన్ డివైసెస్ హెడ్ పరాగ్ గుప్తా వెల్లడించారు. ఈ అధ్యయనం మరింతగా వెల్లడించే దాని ప్రకారం, 90శాతం కు పైగా తల్లిదండ్రులు, అలెక్స తో తమ చిన్నారులు మానసికంగా చురుగ్గా ఉండటంతో పాటుగా నూతన అంశాలను అభ్యసించడం మరియు మరింత స్వతంత్ర్యంగా ఉండటం అలవడుతుందంటున్నారన్నారు. ఈ అధ్యయనాన్ని పిల్లలు (3సంవత్సరాలు నుంచి 8 ఏళ్ల లోపు)కలిగిన 750 మంది తల్లిదండ్రులు పై 10 నగరాలలో చేశారని, ఈ అధ్యయనంలో పాల్గొన్న వారంతా అలెక్స స్మార్ట్ స్పీకర్లను వాడుతున్నారన్నారు. 'చిన్న పిల్లలు కలిగిన తల్లిదండ్రులు అలెక్సా ను చురుగ్గా వాడుతున్నారని, నర్సరీ పద్యాల నుంచి ఇంటరాక్టివ్ గేమ్స్ , అక్బర్ బీర్బల్ కథలు నుంచి చరిత్ర గురించిన ప్రశ్నలు, సైన్స్, జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు, పదాల అర్థాల గురించి అలెక్సా వాడుతున్నారని చెప్పారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

ఇళ్లు నిర్మించుకునేందుకు లబ్ధిదారులు ముందుకు రావాలి...

విశాలాంధ్ర -పాయకరావుపేట: ప్రభుత్వం పంపిణీ చేసిన ఇళ్ల స్థలాల్లో ఇళ్లు నిర్మించుకునేందుకు లబ్ధిదారులు ముందుకు రావాలని జడ్పీటీసీ లంకా సూర్య నారాయయణ, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు జగతా శ్రీను కోరారు. మండలంలోని పీఎల్‌పురం గ్రామం వద్ద జగనన్న కాలనీలో సుమారు 1196మందికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేయగా 539మంది లబ్ధిదారులు నిర్మాణాలు ప్రారంభించ లేదు. ఇందులో కొంతమంది స్థలాలను అమ్మకాలు చేసినట్లు ఎమ్మెల్యే గొల్ల బాబూరావు దృష్టికి వచ్చింది. ఈనేపథ్యంలో లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకోక పోవడానికి గల కారణాలు ఏమిటని ఎమ్మెల్యే ఆదేశాల మేరకు స్థానిక వైసీపీ నాయకులు పాయకరావుపేట సచివాలయ పరిధిలోని లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో మహిళలు మాట్లాడుతూ ఇళ్ళ స్థలాలు మంజూరైన వారిలో చాలా మంది నిరుపేదలు ఉన్నారని తెలిపారు. పెరిగిన ధరలు దృష్ట్యా ఇళ్లు నిర్మించుకునే పరిస్థితుల్లో లేమని తెలిపారు. ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇచ్చే సమయంలోనే ఇళ్లు నిర్మించి ఇస్తామని ఆప్షన్ ఇచ్చారని తెలిపారు. తమకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. లంకా సూర్యనారాయణ, గూటూరు శ్రీనివాసరావు, జగతా శ్రీను మాట్లాడుతూ ఇళ్ల కట్టించి ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిన మాట వాస్తవమే అయినప్పటికి కటించి ఇవ్వలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉందని తెలిపారు. లబ్ధిదారులు ముందుకు వస్తే తక్కువ ఖర్చుతో ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యే మార్గం వైపు అన్వేషిస్తున్నామని తెలిపారు. అనకాపల్లిలో కాంట్రాక్టరు ద్వారా నిర్మాణాలు జరుగుతున్నాయని, ప్రభుత్వం ఇస్తున్న రూ.1.80లక్షలు, డ్వాక్రా ద్వారా రూ.35వేలు కాకుండా మరో లక్ష రూపాయలు పైగా ఖర్చు అయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే సొమ్ముతో ఇళ్లు నిర్మించుకునే అవకాశం ఉన్నవారు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించాలని కోరారు. ఈకార్యక్రమంలో ధనిశెట్టి బుజ్జి, పంచాయతీ కార్యదర్శి జె.చంద్రశేఖర్, వార్డు సభ్యులు ధనిశెట్టి మహేష్, ఎంఎస్ఎన్ మూర్తి, దాసరి శ్రీను, జగతా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఐటిడిఏ గ్రీవెన్స్ కు ధరఖాస్తుల వెల్లువ

విశాలాంధ్ర-దేవీపట్నం: రంపచోడవరం ఐటిడిఏ సమావేశపు హాల్లో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే సోమవారం ఇతర వివిధ శాఖలకు సంబంధించి అధికారులతో ఐటీడీఏ ఏపీవో జనరల్ సి హె. శ్రీనివాసరావు ఇరువురు కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ ఈవారం సుమారు 41 దరఖాస్తులు రావడం జరిగిందని అయన తెలిపారు. రంపచోడవరం మండలం మద్రివాడ పంచాయతీలోని మద్రివాడ గ్రామం నుండి పెద్ద కొండ గ్రామం వరకు మూడున్నర కిలోమీటర్లకు సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని మద్రివాడ సర్పంచ్ కారం కుమారి. పల్లాల మంగిరెడ్డి. పల్లాల బాలమ్మ దరఖాస్తు సమర్పించారు. రాజవొమ్మంగి మండలం గడవకుర్తి పంచాయతీలోని దోనెలపాలెం. గొబ్బెల మడుగు మధ్యలో మూడు కిలోమీటర్లకు ఫారెస్ట్ క్లియరెన్స్ ఇప్పించి రోడ్డు ఏర్పాటు చేయాలని అదేవిధంగా చీడిపాలెం గ్రామంలో కొత్తచెరువు ఊర చెరువు నీరు గ్రామం వరకు వచ్చుచున్నదని ఈ చెరువుకు గేటువాలు తూరలు ఏర్పాటు చేయాలని అదేవిధంగా దోనెల పాలెం గ్రామంలో దాటిగుమ్మ కాలువ నుండి దొర చెరువుకు నీరు మళ్లించాలని గడవకుర్తి సర్పంచ్ చవిరేల చంద్రుడు. పొత్తూరి నాగబాబు. పొత్తూరి రమాదేవి దరఖాస్తు సమర్పించారు. రంపచోడవరం గ్రామంలో మండల పరిషత్ పాఠశాల కు నాడు నేడు పథకం ద్వారా అదనపు తరగతి గదులు ఏర్పాటు చేయాలని స్కూలు పిఎంసి చైర్మన్ మాధవ వరప్రసాద్ దరఖాస్తు సమర్పించారు. ఏజెన్సీలోని అన్ని ఆశ్రమ పాఠశాలలకు హెల్త్ వర్కర్లను నియమించాలని అదేవిధంగా విద్యార్థుల ఆరోగ్యం పై ఎప్పటికి అప్పుడు పర్యవేక్షించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అడ్డతీగల గ్రామానికి చెందిన ఐ రమణ దరఖాస్తు సమర్పించారుఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు. జాన్ రాజు.డియస్ శాస్త్రి.ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు .జి. డేవిడ్ రాజ. ఎండి యూసఫ్.నాగేశ్వరరావు. వెలుగు ఏపిడి ఏ.శ్రీనివాసరావు. డి ఎల్ పి ఓ. శ్రీనివాసరావు.ప్రాజెక్ట్ అగ్రికల్చర్ అధికారి.రాంబాబు. సిడిపిఓ సంధ్యారాణి. ఏఎంవో. సి. శ్రీహరి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు . సాయి సతీష్. ఎ.వెంకటేశ్వరరావు. రాజేంద్ర బాబు. దుర్గాప్రసాద్. రామచంద్ర మూర్తి. ఎంపీడీవో ఎం.వి.ఆర్ కుమార్ బాబు. ఎడిఎ.సిహెచ్ కెవి చౌదరి. మలేరియా శాఖ అధికారి రామకృష్ణ. ఏఈ. వంశి . ఎస్ఓ.మార్తమ్మ. డిప్యూటీ తాసిల్దార్ చైతన్య బాబు..డిడి గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయ సూపరిండెంట్ బి. కిషోర్. జిసిసి సీనియర్ మేనేజర్ ఎం.నాగరాజు రెడ్డి.తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలంటూ పారిశుధ్య కార్మికులు వినతి

విశాలాంధ్ర పద్మనాభం : పద్మనాభం మండలం ఎంపీడీవోకు స్థానిక మండలంలోని అన్ని పంచాయతీల్లో ఉన్న పారిశుద్ధ కార్మికులు సోమవారం ఎంపీడీవోకు వినతిపత్రం ఇచ్చారు. గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులుగా, స్వచ్ఛభారత్ సేవకులుగా, కాంట్రాక్ట్ కార్మికులుగా పంచాయతీలకు ఎన్నో సేవలు చేస్తున్న పారిశుద్ధ కార్మికులకు కనీస వేతనం ఇవ్వడం లేదని అది కూడా ప్రతి నెల ఇవ్వడం లేదని వారు తమ ఫిర్యాదును ఎంపీడీవో కు అభ్యర్థన పెట్టారు. పంచాయతీకి వస్తున్న ఆదాయాన్ని బట్టి మా జీతాలు ఉన్నాయని కొన్ని పంచాయతీల్లో ఆరువేలు ఇస్తున్నారని మరికొన్ని పంచాయతీలో 4000 మాత్రమే ఇస్తున్నారని అది కూడా ప్రతి నెల సక్రమంగా ఇవ్వడం లేదని వారు ఆరోపించారు. ఫైనాన్స్ కమిషన్ నుండి ఈనెల కొరకు నిధులు రానున్నట్టు సమాచారం తెలియడం ద్వారా తమకు మా కు రావలసిన జీతాలు తాలూకు బకాయిలు ఒకేసారి ఇప్పించేటట్టు చర్యలు తీసుకుంటారని విన్నవించుకున్నారు. కృష్ణాపురం పంచాయతీలో సుమారు 8 నెలల నుంచి జీవితం ఇవ్వలేదని మద్ది పంచాయతీలో కేవలం 4000 జీతం ఇస్తున్నారని అది కూడా సంవత్సరం నుంచి ఇంకా ఇవ్వలేదని వారు ఆరోపించారు .మేము ఎన్నో ఏళ్లుగా పంచాయతీలు పారిశుధ్య కార్మికులుగా సేవలు అందిస్తున్న మాకు ఎటువంటి గుర్తింపు లేదని కనీసం మా అనారోగ్య సమస్యలు వచ్చిన వాటికి ఈఎస్ఐ సదుపాయం లేదని మాకు పిఎఫ్ లాంటివి కట్టు కావడం లేదని 3 ఫిబ్రవరి , 2023న రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ పారిశుద్ధ కార్మికులు ధర్నా చేయగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి, ప్రతి జిల్లాలో ఉన్న కలెక్టర్లు దీనిపై వివరణ కోరగా ప్రతి జిల్లా డిపిఓ లు కూడా నివేదిక ఇవ్వడం జరిగిందని కానీ మాకు ఇప్పటి వరకు ఎటువంటి మా డిమాండ్లు నెరవేరలేదని వారు అన్నారు .కొన్ని పంచాయితీల్లో పంచాయతీ కార్యదర్శులు వాళ్లకి ఇష్టమైతే ఉంచడం ఇబ్బంది అనిపిస్తే తీసివేయడం లాంటివి జరుగుతున్నాయని మాకు ఉద్యోగ రక్షణ కల్పించాలని వారి డిమాండ్లలో పేర్కొన్నారు మాకు ప్రతిరోజు మేము చేసే పనిలో మాకు రక్షణగా మాస్కులు గ్లౌజులు సేఫ్టీ షూ అవసరమైనవి ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన పంచాయతీలకు ఉత్తమ పురస్కారాలు

విశాలాంధ్ర-చింతపల్లి: జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లాలం సీతయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ్యలు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రసంగించారు. అనంతరం పంచాయతీలలో వివిధ స్థాయిల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పంచాయతీలకు జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా సోమవారం వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను మండల పరిషత్ అధికారి లాలం సీతయ్య ఆధ్వర్యంలో ఎంపీపీ అనూష దేవి, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్యల చేతుల మీదుగా పురస్కారాలు అందించారు. పేదరిక నిర్మూలనలో చౌడుపల్లి పంచాయతీ ప్రథమ స్థాయి పురస్కారం దక్కించుకోగా, బెన్నవరం ద్వితీయ, ఎర్ర బొమ్మలు తృతీయ స్థాయిలలో నిలిచాయి. ప్రభుత్వం అందించిన పురస్కారాలు ఆరోగ్యకరమైన గ్రామపంచాయతీగా చౌడుపల్లి, బెన్నవరం, ఎర్ర బొమ్మలు వరుసగా ప్రథమ, ద్వితీయ , తృతీయ స్థానాలలో నిలిచాయి. నీటి సమృద్ధి కలిగిన పంచాయతీలుగా బెన్నవరం, అం జలి శనివారం, తాజంగి, స్వయం సమృద్ధి తో మౌలిక సదు పాయాలు గల పంచాయతీలుగా కిటుముల, ఎర్ర బొమ్మలు, తాజంగి, సామాజిక భద్రత కలిగిన గ్రామపంచాయతీ అంజలి శనివారం, గొందిపాకలు, తమ్మంగుల, సుపరిపాలన గల పంచాయతీలుగా కిటుముల, ఎర్ర బొమ్మలు, తాజంగి, పిల్లల స్నేహపూర్వక పంచాయతీలుగా కిటుముల, చౌడుపల్లి, బెన్నవరం, పరిశుభ్రమైన మరియు హరిత గ్రామ పంచాయతీలుగా కిటుముల, ఎర్ర బొమ్మలు, తాజంగి, మహిళా స్నేహపూర్వక గ్రామపంచాయతీలుగా తాజంగి, పెదబరడ, కొమ్మంగి పంచాయతీలు నిలిచాయి. ఆయా పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులకు ఎంపీడీవో లాలం సీతయ్య ఆధ్వర్యంలో పురస్కారాలు అందించారు ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేరేళ్ల కాలువ పూడికతీత పనులు పరిశీలించిన ఆర్‌డబ్ల్యుఎస్ డిఈ

విశాలాంధ్ర- పాయకరావుపేట: నేరేళ్ల కాలువ పూడికతీత పనులను సోమవారం ఆర్‌డబ్ల్యుఎస్ డిఈ ఆనంద్ పరిశీలించారు. ఈసందర్భంగా డిఈ వై.ఆనంద్ మాట్లాడుతూ సుమారు 3కిలోమీటర్ల పొడవున పూడికతీత పనులు చేపట్టినట్లు తెలిపారు. ముంపు ప్రాంతాల్లోని ప్రజలు, పంచాయతీ పాలక వర్గం అభ్యర్ధన మేరకు పనులు చేపట్టినట్లు తెలిపారు. వర్షాలు కురిసిన సందర్భంగా పట్టణంలోని కొన్ని ప్రాంతాలు ముంపుకు గురవుతున్నాయని కాలువ పూడికతీత కారణంగా కాలనీ వాసులు ముంపు నుండి విముక్తి పొందుతారని తెలిపారు. వర్షం నీరు నేరుగా నేరేళ్ల కాలువ ద్వారా ప్రవహిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు గారా ప్రసాద్, జగతా శ్రీను, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ ఎం.మనోజ్ కళ్యాణ్, పంచాయతీ కార్యదర్శి జె.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య యువజన సేవాసంఘం నూతన బాడీ

విశాలాంధ్ర-మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 59 వార్డ్ చైతన్య నగర్ లో శ్రీ చైతన్య యువజన సేవా సంఘం, జనరల్ బాడీ సమావేశం నూతన బాడీ ని ఎన్నుకున్నారు. అందులో 31 వ సారి అధ్యక్షులు గా గండి అప్పారావు ని మరొకసారి ఎనుకున్నట్టు సంఘ సభ్యులు పేర్కొన్నారు ఎన్నుకున్నందుకు ధన్యవాదములు తెలియజేసారు. ఈ సందర్భంగా.. నూతన కమిటీని ఎన్నుకున్నట్టు తెలిపారు. ఇందులో అధ్యక్షులుగా గండి అప్పారావు, ఉపాధ్యక్షులు గౌడబ రవిశంకర్, సెక్రటరీ పొలిమేర పరశురాం, జాయింట్ సెక్రెటరీగా లంక భాస్కరరావు, ఆడిటర్ అల్లాడ రాజేష్ ఆర్గనైజర్స్1. బీడీ నాయుడు, ఎం. లక్ష్మణరావు కమిటీ మెంబర్లుగా కె. ఎరుపు నాయుడు,. కె కన్నమ నాయుడు, కె. ఆచారి, రాధాకృష్ణ, వి. శ్రీరామ్ మూర్తి, జమ్ము శంకర్రావు నియమితులయినట్టు తెలిపారు.

మాజీ మేయర్ స్వర్గీయ డివి సుబ్బారావు 91వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పద్మనాభం : రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ , శ్రీ గాయత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ ప్రకృతి చికిత్సలయము మహారాణిపేట సంయుక్త నిర్వహణలో అఖిలభారతబార్ కౌన్సిల్ మాజీ చైర్మన్, విశాఖ నగర మాజీ మేయర్ స్వర్గీయ డివి సుబ్బారావు. 91వ జయంతి వేడుకలు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల , కురపల్లి గ్రామం, పద్మనాభం మండలం ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా పాఠశాలకు గ్రీన్ బోర్డు , విద్యార్థులకు నోటు పుస్తకములు , పలకలు, పెన్సిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ న్యాయవాది, సామాజిక సేవకురాలు ,దుర్వాసుల శర్వాణి ముందుగా డివి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ విశాఖ ఆణిముత్యం డివి అని అన్నారు డివి ఉడా చైర్మన్‌గా, విశాఖ నగర మేయర్ గా విశాఖ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొని ఆడారు. పీఎం పాలెం క్రికెట్ స్టేడియం నిర్మాణము, పాత నగరంలోని క్రికెట్ స్టేడియం నిర్మాణము చేపట్టి అంతర్జాతీయ క్రికెట్ మ్యాచులు విశాఖలో నిర్వహించారని ప్రపంచ పటములో విశాఖ కు గుర్తింపు తెచ్చారని, వుడా పార్కు, గురజాడ, కళాక్షేత్రం, కైలాసగిరి అభివృద్ధి, బీచ్ లో డబల్ రోడ్డు నిర్మాణము నగరమంతా అన్ని వార్డులలో కమ్యూనిటీ హాల్స్ నిర్మాణము, సులభ కాంప్లెక్స్ నిర్మాణము , గ్రీన్ అండ్ క్లీన్ కార్యక్రమం చేపట్టి నగరమంతా మొక్కలు నాటి నగరవాసులకు ఆహ్లాదము కల్పించారని అన్నారు న్యాయవాదిగా అనేక ప్రభుత్వరంగ సంస్థలకు న్యాయ సలహాలు ఇచ్చారు అని అన్నారు విశాఖకు క్రికెట్లో టెస్ట్ మ్యాచ్లు నిర్వహించారని బహుముఖ ప్రజ్ఞావంతుడని నిరంతర కష్టజీవి అని నిస్వార్థ సేవపరుడని అనేక సంస్థలకు న్యాయ సలహాదారుగా సేవలందించారని తెలియజేశారు. జాతీయ అంతర్జాతీయ సదస్సులను విశాఖలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రవికుమార్, ధాత్రి ఫౌండేషన్ అధినేత విశాలాక్షి, అవితా రాయల్, మౌనిక శర్మ, అనురాధ, స్వేచ్ఛ ప్రియా ఫౌండేషన్, కుమారి గ్రేస్ అధినేత వికాస్ విల్లింగ్ చారిటీస్, మరియు ఉత్తరాంధ్ర కళాకారుల సంఘ కార్యదర్శి ఉప్పాడ అప్పారావు, పాలూరి కృష్ణారావు, మహంతి అప్పల రమణ, హంస మహేష్, పీవీ ప్రసాద్ పట్నాయక్, పల్లా భరత్ కుమార్, కాజా సత్యనారాయణ, కే రాము, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సిబ్బంది పాల్గొన్నారు కార్యక్రమం లో అందరికీ అందరికీ పండ్లు పంపిణీ చేశారు.

మా నమ్మకం నీవే జగనన్న కి అనూహ్య స్పందన

విశాలాంధ్ర-యలమంచిలి: మా నమ్మకం నువ్వే జగన్ జగనన్నే, మా భవిష్యత్ అన్న కార్యక్రమంకు అనూహ్య స్పందన లభిస్తోందని సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో యలమంచిలి నియోజకవర్గ శాసన సభ్యులు యూ.వి.రమణమూర్తి రాజు తెలిపారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కన్వీనర్లు, గృహసారలు పెద్ద ఎత్తున పాల్గొని ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అంటిస్తూ జగనన్న చేసిన అభివృద్ధిని విస్తృతంగా ప్రచారాన్ని చేస్తున్నారన్నారు.స్టిక్కర్లని కూడా ఇంటి యజమానుల ఇష్టం మేరకే అతికిస్తున్నామన్నారు.

మాజీ ఎమ్మెల్యేను అలా అనడం తప్పే...

ఇటీవల రాంబిల్లిలో జరిగిన కార్యక్రమంలో గ్రామస్తులు కొందరు రెచ్చగొట్టేలా మాట్లాడడంతో తాను మాజీ ఎమ్మెల్యేను తాను దురుసుగా మాట్లాడటం తప్పని పత్రికా ముఖంగా క్షమాపణ కోరుతున్నానని ఎమ్మెల్యే రమణ మూర్తి రాజు(కన్నబాబు) అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పిల్లా రమాకుమారి, ఎంపీపీ బోదెపు గోవింద్,మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, స్థానిక నేతలు కౌన్సిలర్లు,కో-ఆప్షన్ సభ్యులు దూది నర్శింహమూర్తి, సేనాపతి రాము తదితరులు పాల్గొన్నారు

ఎంఎస్ఎంఈ హానర్స్‌ను ప్రకటించిన ట్యాలీ సొల్యూషన్స్

విశాలాంధ్ర-విశాఖ సిటీ: సాఫ్ట్‌వేర్ ఉత్పత్తుల విభాగంలో అగ్రగామిగా వెలుగొందుతున్న ట్యాలీ సొల్యూషన్స్, చిన్న మధ్య తరహా వ్యాపార సంస్థలు (ఎస్ఎంబీలు)కు వ్యాపార నిర్వహణ పరిష్కారాలను గత మూడు దశాబ్దాలుగా అందిస్తుంది. ఈ సంస్థ ఇప్పుడు తమ మూడవ ఎడిషన్ ఎంఎస్ఎంఈ హానర్స్‌ను ప్రకటించింది. దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడిన వ్యాపార సంస్థలు మరియు వ్యాపారవేత్తలను గుర్తించేందుకు ప్రారంభించిన వార్షిక కార్యక్రమమిది. ప్రాథమిక స్థాయిలోనే తమ అత్యుత్తమ విధానాల ద్వారా ఎంఎస్ఎంఈలు చూపుతున్న సానుకూల ప్రభావం మరియు వైవిధ్యతను గుర్తించి, వేడుక చేసే కార్యక్రమం హానర్స్. ఇది నగరాలు, విభాగాల వ్యాప్తంగా అసలైన ప్రభావం చూపే వ్యక్తులు, సంస్థలతో పాటుగా ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపించే అసంఘటిత రంగంలోని హీరోలను వేడుక చేయడానికి ఒక సమగ్రమైన గుర్తింపుగా నిలుస్తుంది.

గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి

విశాలాంధ్ర -హుకుంపేట: గుండెపోటుతో కూడ బిరు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు మఠం బాలకిష్ట(46) సోమవారం మృతిచెందారు. కుటుంబ సభ్యులు అందించిన వివరాలు ప్రకారం ఈవిధంగా ఉంది. మండలంలోని సంతరి పంచాయితి కూడబీరు ప్రాథమిక పాఠశాలలో ఉపాద్యాయుడు పనిచేస్తున్నారని పాఠశాలకు వెళ్లాలని బయలు దేరి సమాయంలో గుండె దగ్గర నోపి వస్తుందని కుటుంబలకు తెలిపారు. అనుకోకుండ మరణించారని బంధువులు కనీరు మునీరు పడుతుంటే చుట్టుపక్కల కుటుంబలు విని పరుగులు తీశారు. ఈవిషయం స్థానిక మండల విద్యా శాఖ అధికారి కి బాబురావుకు సమాచారం కొంతమంది ఉపాధ్యాయులు తెలిజేశారు. వెంటనే స్పందించి తమ స్వగ్రామం స్వగ్రామమైన గడుగుపల్లి గ్రామని చేరుకుని మండల ఉపాద్యాయుల యూనియన్ నేతలతో కలిసి మతదేహనికి సంతపం తెలిపారు. బాలక్రిష్ణ మరణం చాలా బాధాకరంగా ఉందని తోటి ఉపాధ్యాయులు, గ్రామస్తులు కన్నీరు మున్నీరుగా విలపించారు. దాన ఖర్చుల నిమిత్తం ఎంఈఓ మృతుడి కుటుంబ సభ్యులకు కొంత ఆర్థిక సాయం అందించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యా యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులు నియమకం చేయాలి

కలెక్టర్ సుమిత్‌కుమార్‌కి బీజేపీ నాయకుల వినతి

విశాలాంధ్ర -హుకుంపేట: రాష్ట్రం లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులు నియమకం చేయాలని కోరుతు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్‌ని బిజెపి నాయకులు మత్యకొండబాబు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఆనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని అనేక ఉపాద్యాయులు పోస్టులు ఖాళీగా ఉండటంతో విద్యార్థు లకు సరైన విద్యా అందక ఉత్తీర్ణత శాతం పెంచేందుకు పరిక్ష లు సమయంలో బారీ మాస్ కాపీలు ఉపాద్యాయు, అధికారులు కలిసి పిల్లలు భవి ష్యత్ పడుచేస్తున్నరని వివరించారు. ఉపాద్యాయులు పోస్టులు బార్తి చేసి ఏజేన్సిలో ప్రాంతలకు చెందిన విద్యార్థులకు మంచి విద్యా అందజేసే విధంగా చూడాలని కలెక్టర్ ను కోరారు. ఈ విషయం పై స్పందించి గవర్నమెంట్ దృష్టికు తీసు వెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపినాయకులు తదితరులు పాల్గోన్నారు.

జగనన్న కాలనీ నిర్మాణాల్ని వేగవంతం చేయండి

జీవిఎంసి కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీలను వేగవంతం చేయాలని జివిఎంసి కమిషనర్ సీ ఎం సాయికాంత్ వర్మ లే-అవుట్ల స్పెషల్ ఆఫీసర్లను ఆదేశించారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జగనన్న కాలనీ లే-అవుట్ స్పెషల్ ఆఫీసర్ల తో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జగనన్న కాలనీలు 69 లే-అవుట్లలో నిర్మిస్తున్న ఇండ్లను వేగవంతం చేసి నిర్దీత సమయానికి లబ్ధిదారులకు అందించాలని, లే-అవుట్ స్పెషల్ ఆఫీసర్లను ఆదేశించారు. ఇప్పటికే అన్ని లే-అవుట్లలో నిర్మాణ పనులు మొదలయ్యాయని ఒక్కొక్క లే-అవుట్ కి ఒక్కొక్క స్పెషల్ నియమించడం జరిగిందని, వారు ఆయా లే-అవుట్‌లో ఉన్న పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి నివేదిక అందిం చాలన్నారు. పనుల నాణ్యతలో ఎటువంటి లోపాలు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. కాంట్రాక్టర్ కు కావలసిన మౌలిక సదుపాయాలు అన్ని సమకూర్చాలని ఆదేశించారు. అలాగే నగరంలో నిర్మిస్తున్న 35 వేల టిడ్కో ఇండ్లను పూర్తిచేయాలని, ఇప్పటికే పూర్తి అయిన ఇండ్లకు మ్యాపింగు, రిజిస్ట్రేషన్, బ్యాంకు లోను, తదితర పనులు వేగవంతం చేసి లబ్ధిదారులకు అందించాలని ఏపీడీలను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్లు వై శ్రీనివాస రావు, డాక్టర్ వి సన్యాసిరావు, ప్రధాన ఇంజనీరు రవికృష్ణ రాజు, పట్టణ ప్రణాళిక అధికారి బి సురేష్ కుమార్, ప్రాజెక్ట్ డైరెక్టర్(యుసిడి) పాపు నాయుడు, డిడి (హార్టికల్చర్) ఎం దామోదరావు, హౌస్ ప్రాజెక్ట్ డైరెక్టర్, పర్యవేక్షక ఇంజనీర్లు, జోనల్ కమిషనర్లు, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు, ఏపీడీలు, కార్యనిర్వాహకులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలన్నీ నాలుగేళ్లలోనే పూర్తిచేసిన ప్రభుత్వం 'వైకాపా.'

సర్పంచ్ పుష్పలత , వైకాపా మండల అధ్యక్షుడు మోరి రవి

విశాలాంధ్ర - చింతపల్లి ,:- సచివాలయ, వాలంటీర్ వ్యవస్థల ద్వారా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించిన ప్రభుత్వం వైకాపా అని, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. మండల కేంద్రంలోని సాడిపేట వీధిలో సోమవారం వైకాపా మండల అధ్యక్షుడు మోరి రవి, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి లతో కలసి గ్రామ వాలంటీర్ కొర్రా సుధీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్తు, జగనన్నే మా నమ్మకం కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆ వీధిలోని గడపగడపకు పార్టీ శ్రేణులతో వెళ్లి వైకాపా ప్రభుత్వంలో అందుతున్న సంక్షేమ పథకాల తీరు తెన్నులను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి అభిప్రాయం మేరకు గడపగడపకు వైయస్ జగన్మోహన్ రెడ్డి స్టిక్కర్లు అతికించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నాలుగేళ్లలోనే పూర్తి చేయడమే గాక అవి అందుతున్న తీరును నేరుగా లబ్ధిదారులను అడిగి తెలుసుకునే కార్యక్రమం రూపొందించడం హర్షించదగ్గ శుభ పరిణామం అన్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమాలను అందించిన జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు అందరూ సహకరించాలని ఆమె కోరారు. గడప గడపలో లబ్ధిదారుల నుంచి వస్తున్న స్పందన చూస్తే రానున్న సార్వత్రిక ఎన్నికలలో వైకాపా విజయం తధ్యమని ఆమె జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గృహ సార్వధులు వాలంటీర్లు, పార్టీ శ్రేణులు, వైకాపా ప్రభుత్వ సంక్షేమ లబ్ధిదారులు, పాల్గొన్నారు.

పల్లెల ప్రగతే ధ్యేయంగా ప్రభుత్వ పాలన

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం వేడుకల్లో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: పల్లెలను ప్రగతి పథకంలో నడిపించే దిశగానే వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగుతోందని అనకాపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బిశెట్టి వరాహ సత్యవతి అన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా సోమవారం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. పంచాయతీల సర్పంచులు, అధికారులతో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో సర్పంచులు ముందుగా వారి వారి అభిప్రాయాలను పంచుకున్నారు. అనంతరం ఎంపీపీ గొర్లి సూరిబాబు మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం దిశగా వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని అన్నారు. కొందరు వ్యక్తులకు మాత్రమే పరిమితం చేయకుండా పల్లె వాసుల ఆర్థిక అభివృద్ధే లక్ష్యంగా, అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. పుట్టిన బిడ్డ దగ్గర నుంచి పండు ముసలి వరకు వివిధ సంక్షేమ పథకాల రూపంలో పల్లె ప్రజలు ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. చిన్న పిల్లలకు, గర్భిణీలకు ఐసిడిఎస్ ద్వారానూ, పిల్లల విద్యాభివృద్ధి లక్ష్యంగా నాడు నేడు ద్వారా పాఠశాల విద్యాలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చిందని చెప్పారు. నూతన పాఠశాల నిర్మాణం, ఫీజ్ రియంబర్స్మెంట్ కింద జగనన్న విద్యా కానుక, జగనన్న విద్యా దీవెన అందిస్తున్నట్టు అన్నారు. రోజువారి కూలి పనులు చేసుకుంటే తప్ప గడవని కుటుంబాలు పల్లెల్లో అనేకం ఉన్నాయని వారందరూ ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా అందులోని మహిళకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని ఉద్దేశంతో సంక్షేమ పథకాలన్నీ కూడా మహిళల పేరిటే ఈ ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. గ్రామాల్లో అక్కాచెల్లెలు వారు పొదుపు చేసుకున్న డబ్బుల ద్వారా ఎక్కువగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసుకున్న డ్వాక్రా సంఘాల రుణాలను ఈ ప్రభుత్వం దశలవారీగా రద్దు చేస్తుందని, ప్రభుత్వమే వాటిని చెల్లిస్తుందని, ఇప్పటికి మూడు దాఫాలుగా చెల్లించిందని తెలిపారు. ఇక గ్రామీణ వాసులందరికీ కూడా స్వచ్ఛమైన జలాలు అందించాలని ఉద్దేశంతో ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటు చేసే కార్యక్రమాలను చురుకుగా చేపట్టిందని చెప్పారు. ప్రజల వద్దకే పాలన నినాదంతో వాలంటీర్ వ్యవస్థ, సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారని, గ్రామస్తులు వైద్యం కోసం సదూర ప్రాంతాలకు వెళ్లకుండా వెల్ నెస్ సెంటర్లు, రైతు భరోసా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, ఇవన్నీ కూడా పల్లెవాసులకు సదుపాయాలు కల్పించాలని ఉద్దేశంతోనే తీసుకొచ్చిందని చెప్పారు. వెల్ నెస్ సెంటర్ల నిర్మాణం పూర్తయితే గ్రామీణ వాసులు పట్టణాలకు వైద్యం కోసం వెళ్లాల్సిన అవసరం ఉండదు అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గృహ సదుపాయం కల్పించాలని ఉద్దేశంతో కాలనీలకు కాలనీలే ఈ ప్రభుత్వం జగనన్న కాలనీల పేరిట నిర్మిస్తుందని అన్నారు. అనంతరం వివిధ విభాగాల్లో ఉత్తమ పంచాయతీలుగా నిలిచిన పంచాయతీల సర్పంచ్లను ఆయన సన్మానించారు. విమెన్ ఫ్రెండ్లీ పంచాయతీగా నిలిచిన మార్టూరును అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బిశెట్టి వరాహ సత్యవతి, వైస్ ఎంపీపీ అయితా ఆనంద రాము, ఎంపీడీవో కే ధర్మారావు, పంచాయతీరాజ్ డిఇ ప్రాజెక్ట్ ఎల్ ఎల్ సత్యనారాయణ, మండల స్థాయి అధికారులు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయితీల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నది కేంద్రమే

బీజెపి జిల్లా ఉపాధ్యక్షుడు, కేంద్ర కాఫీ బోర్డు వాణిజ్య విభాగం సభ్యుడు జైతి ప్రభాకర్

విశాలాంధ్ర-చింతపల్లి: పంచాయితీల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నది కేంద్ర ప్రభుత్వమేనని, సర్పంచ్ లు కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడమే ఉత్తమమని భారతీయ జనతా పార్టీ అల్లూరి జిల్లా ఉపాధ్యక్షుడు, కేంద్ర కాఫీ బోర్డు వాణిజ్య విభాగం సభ్యుడు జైతి ప్రభాకర్ అన్నారు. సర్పంచ్ లు ఏ ఒక్క రాజకీయ పార్టీకి విధేయులు కాదని, పార్టీ గుర్తులపై కాకుండా వారు స్వతంత్రులుగా గెలిచిన వారిని ఆయన గుర్తు చేశారు. పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం పంచాయితీల అభివృద్ధికి గ్రామసభలదే తుది నిర్ణయం అన్నారు. పంచాయితీల అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం నిధులను నేరుగా పంచాయితీల ఖాతాల్లోకే జమచేస్తుందని, ఆ నిధులను గ్రామసభలు నిర్వహించి నేరుగా ఖర్చు చేసే అధికారం సర్పంచ్ లకు ఉందన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కేంద్రం మంజూరు చేస్తున్న పంచాయితీ నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించి సర్పంచ్ లను ఉత్సవ విగ్రహాలను చేసిందన్నారు. చేసేది లేక మన్య ప్రాంతంలోని కొందరు సర్పంచ్ లు కూలి పనులకు వెళ్లాల్సిన దౌర్భాగ్య పరిస్థితి నెలకొందన్నారు. కేంద్ర, రాష్ట్ర పాలనా వ్యవస్థను కుటుంబ వ్యవస్థ ప్రకారం పోల్చుకుంటే కేంద్ర ప్రభుత్వం తండ్రి లాంటిదైతే, రాష్ట్ర ప్రభుత్వం తల్లిలాంటిదన్నారు. తండ్రి తెచ్చిన దానిని కన్నతల్లి అయితే బిడ్డలకు పూర్తి స్థాయిలో అందిస్తుందన్నారు. అదే సవతి తల్లి అయితే ఆ పరిస్థితి ఉండదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సవతి తల్లి పరిస్థితి కొనసాగుతోందని ఆరోపించారు. పంచాయితీల అభివృద్ధికి కేంద్రం మంజూరు చేస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించి పంచాయితీల అభివృద్ధిని కుంటుపడేలా చేసిందన్నారు. తద్వారా పంచాయితీల అభివృద్ధి ప్రస్తుతం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారయిందన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే ప్రభుత్వం ఉంటే పంచాయితీల అభివృద్ధి కొరకు మంజూరైన నిధులు దారి మళ్ళకుండా ఉండేందుకు అవకాశం ఉండేదన్నారు. తద్వారా పంచా యితీలు అభివృద్ధి చెంది ఆర్థిక పురోభివృద్ధికి అవకాశం ఉండేదన్నారు. ఆ దిశగా సర్పంచులు ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. రానున్న పదేళ్ల వరకు కేంద్రంలో బిజెపి అధికారంలో ఉంటుందని ఆయన జోస్యం చెప్పారు. సర్పంచ్ లు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి, ఆ పార్టీకి మద్దతు పలకాలని సర్పంచ్ లకు ఆయన సూచించారు.